22/6/55

నాలుగు పేజీలు అ.వి. 0-1-0

గోలకొండ పత్రిక

హైదరాబాద్ 22-6-55 బుధవారం

గోలకొండ పత్రిక
సంవత్సరి చందా అ.వి. రు. 25-0-0
ఆరుమాసముల చందా „ 13-0-0
మూడు మాసముల „ 6-12-0
మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు.
మేనేజరు
గోలకొండ పత్రిక

100772 తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

స్థాపితము 1925 రిజిస్టర్డ్ H నెం. 45 | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ. | సంపుటము 8 సంచిక 142

గమనిక

ఇదివరలో మా విలేఖరిగాఉన్న శ్రీ జి అంబయ్య గారికి బదులుగా శ్రీ అంబర్‌పేట నాగప్పగారిని నియమించినాము వారే మా పక్షమున వార్తలు సేకరించి పంపెదరు.

మేనేజరు
గోప

భారత దేశ ఆగమనానికి సోవియట్ ప్రధాని అంగీకారం

సాంఘిక వ్యవస్థలో మార్పుల ఆవశ్యకత

భారతదేశాన్ని సౌభాగ్యవంతం చేయడానికి అవసరమని శ్రీమతి మెహతా

హయిద్రాబాదు, జూన్ 21

పురుషులతోపాటు సమానహక్కులను సాధించుకొనుటకు స్త్రీలు ఆర్థికంగా ఎక్కువ ఆధారపడరాదని, గృహపరిశ్రమలద్వారా తమ ఆదాయాన్ని పెంపొందించుకోవాలని శ్రీమతి పుష్పాబెన్ మెహతా పేర్కొన్నారు.

ఇక్కడ వీరు కుటీర అగ్గిపెట్టెల ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవంచేశారు.

అఖిలభారత మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి పుష్పాబెన్ మెహతా ఈసాయంత్రం గాంధీ భవన్‌లో మహిళా కార్యకర్తల సమావేశమందు ప్రసంగిస్తూ వ్యవసాయపారిశ్రామిక రంగములందు శాంతి అభివృద్ధిసాధింపబడినా ఇంకానంఘమందు చేయవలసిన అభివృద్ధికరమైనమార్పులు చాలాకలవని అభిప్రాయపడినారు

హయిద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మహిళా విభాగ కన్వీనర్ శ్రీమతి సంగెంలక్ష్మిబాయి ఈసమావేశానికి అధ్యక్షతవహించినది శ్రీమతి మెహతా ప్రసిద్ధికాందిన కాంగ్రెస్ కార్యకర్త. వీరు ఇంకా సంఘమందు పరకట్నాలు బాల్యవివాహాలు, పర్దా విధానం మొదలగునవి ఉన్నవని వీటిని మూలతో వ్రేళ్ళతో నిర్మూలింపవలసిన అవశ్యకత కలదని సూచించినారు "తమ ఆదాయం కొరకై కొద్దిపాటి పనులను చేయడానికి వృత్తులను అవలంబించడానికి స్త్రీలను ప్రోత్సహించవలెను, అప్పుడే ఆర్థికంగా ఇతరులపై తక్కువగా ఆధారపడికవారు కాగలరు' అని తెలిపారు పురుషులతో సమానత్వాన్నిగూర్చి అధికంగా చెప్పేకంటే వాస్తవంగా స్త్రీలకు సమాజంలో సమానత్వాన్ని ఇవ్వాలనిదానికి ప్రతి పౌరుడు వారి ఆర్థిక దాస్యాన్ని తొలగించడమేనని శ్రీమతి మెహతా వివరించారు.

శ్రీమతి సంగెం లక్ష్మిబాయిపుష్పాబెన్ మెహతా సలహాల పాటించవలసినదిగా కోరారు

కుటీర అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ

మలక్‌పేటలోని ఇందిరా సేవా సదనం నిర్వహించబోయే కుటీరఅగ్గిపెట్టెల ఫ్యాక్టరీకి శ్రీమతి పుష్పాబెన్ మెహతా ప్రారంభోత్సవంచేసింది ఈమె హయిద్రాబాద్ రాష్ట్రంలో నాలుగురోజులు పర్యటించగలదు.

ఈ అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ ఇండస్ట్రియల్ కో-ఆపరేటివ్స్ లిమిటెడ్ పర్యవేక్షణలో ఉండగలదు దీనిలో అంతా కార్మికురాండ్రే పనిచేస్తారు దీనికై ఒక మేనేజింగ్ కమిటీ దైనందిన వ్యవహారాలు చూచుటకై ఎన్నుకబడినది.

ప్రారంభోత్సవానికి హాజరయిన వారిలో మహిళామంత్రి శ్రీ, ఆళాబాయి బాఫ్నా, శ్రీమతి ఢాగే, శ్యాములాదేవి, లలితాదేవి, తూర్పు నంక్షేమ నిన్నతి ప్రాజెక్టు కన్వీనర్ ముఖ్యులు

శ్రీమతి మెహతా ఇలా మాటాడినది

మహిళలు కాలపరిస్థితుల గమనించి తమకొరకు తమపిల్లలకొరకు సౌభాగ్యవంతమైన భారతాన్ని నిర్మించవలసి ఉన్నది ముందుతరానికై జీవనంకట్టేందు పనిచేయాలి స్వాతంత్ర్యానికి పూర్వం స్త్రీలు పనిచేయడానికై ఇష్టపడినారే కారు. నేడు మహిళల సంక్షేమానికై సంఘము ఎన్నడి పనిచేస్తున్నది ప్రభుత్వమే ఇటి పథకములకు అధిక ప్రోత్సాహమిచ్చుచున్నది నేడు దేశమందు గృహ పరిశ్రమలు అభివృద్ధి పరచబడవలసి ఉన్నది తక్కువ ఆదాయంగల కుటుంబ పరిస్థితుల బాగు చేయుటకు ఈ పరిశ్రమలు ఎంతో ఉపకరిస్తవి ప్రభుత్వం ఇట్టి పరిశ్రమలకు ప్రోత్సాహమిస్తూంది అనుభవమనిచేయక పోవుటకన్నా ఎక్కొద్దినపలచేసి కొద్ది మొత్తాన్ని సంపాదించడం మేలు అనుచుండేను

ఇందిరా సేవాసదన్ స్థాపకురాలగు శ్రీమతి సంగెం లక్ష్మిబాయి తమ ఆస్థిని సదనమునకు ఇచ్చుటకు మీనామా వ్రాసిఇచ్చినట్లు ప్రకటింపబడినది (ఎ ఎన్ ఎస్)

ఆంధ్రరాష్ట్రంలో పశుగణాభివృద్ధి

కర్నూలు, జూన్ 20

గ్రామీణప్రాంతాలలో పశుగణాభివృద్ధికొరకు రాష్ట్రప్రభుత్వం తయారు చేసిన ప్రణాళికలో 8 మూగ్రా దున్నపోతులు, రెండు ఇర్రాలు కర్నూలు జాతీయ పశ్చిమ నర్వీసు ప్రధాన ప్రాంతంలోని గ్రామాలలోని రైతులకు పంపిణీ చేయబడును వీటి ఖరీదు రు 4,0 0

విశాఖపట్నంలోని ప్రభుత్వ పశు పోషణా క్షేత్రంలో తయారబడిన ఈపశువులు గుంటూరు ఖరీదుకే రైతులకు సరఫరా చేయబడినవి

అన్నవస్త్రాల రూపంలో వేతనం

వైనా ఉద్యోగులకు జూలై 1 నుండి

హాంగ్‌కాంగ్, జూన్ 20

చైనాలోని సివిల్ ఉద్యోగులకు వేతనం డబ్బుగా గాక ఆహారం, వస్త్రం, గృహవసతి, తదితర నిత్యావసరాల రూపంలో వచ్చే జూలై 1 నుండి చెల్లింపబడునని చైనాప్రభుత్వం నిర్ణయించినట్లు పెకింగ్ రేడియో ప్రకటించినది

డబ్బుచేతనాలు గాక వాస్తవిక వేతనాలకు పొందేట్లు చేయడానికి ఈ చర్య గైకొనబడినట్లు తెలుస్తున్నది

తమార్పువలన నష్టపడే ప్రభుత్వోద్యోగులకు డబ్బు రూపంలో సంక్షేమ నిధినుండి నష్టపరిహారం యివ్వబడును

మాలీపటేలు హత్య

గ్రామంలోని కక్షల కారణంగా

వరంగల్, జూన్ 21

ములుగు తా॥ అడవిచెల్పూర్ మాలీపటేలు వెంకటరావు అతని ఇంట ఈ నెల 13 వ తేదీన హత్య చేయబడినాడని అధికారికంగా తెలుస్తున్నది

ఈతనిహత్యచేయుటకై 303 రైఫిలు ఉపయోగింపబడినది

ఈహత్యకేసులో కనీసం ఐదుగురు అనుమానా సంబంధంకలిగి ఉంటారని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ తెలుపుచున్నారు పత్రికావార్తలనిమిత్తం తెలిపారు

గ్రామంలోగల కక్షలే ఈహత్యకు కారణమని, వెంకటరావు ఆస్తిపరుడని పెద్దభూవసతికలదని చెప్పబడుతున్నది డి ఐ జి సూచనా ఈగ్రామానికి వెళ్ళివర్యాపుచేశారు ఇంకా విచారణ సాగుతున్నది ఇంతవరకు ఎట్టి అరెస్టులు జరుగలేదు (ఎ ఎన్ ఎస్)

పోర్చుగీసులచే శ్రీదేశపాండే పిడుదల

పోర్చుగీసు సైనికులచే హింసింపబడినట్లు తెలివిడి

కార్వార్, జూన్ 21

హిందూ మహాసభ ప్రధాన కార్యదర్శి ఎం పి. అనబడు దేశపాండే గోవా పోలీసులచే గతరాత్రి విడుదల చేయబడినారు జూన్ 18వ తేదీన శ్రీ దేశపాండే గోవాలోకి సత్యాగ్రహులకళాన్ని తీసుకొని వెళ్ళాడు అదేరోజు గోవా పోలీసులచే అరెస్టుచేయబడినారు నిన్న ఇరువు మజూరా సమీపమందు పోర్చుగీసు పోలీసులచే తేలికగా ఇక్కడ ఇరువు విడుదల జరిగినది

తాను పైనగిని లో అరెస్టు చేయబడిన తర్వాత పాన్‌జిమ్‌కు తీసుకొని పోబడి పిచ్చిఆస్పత్రిలోని ఒక గదిలో నిర్బంధింపబడినము శ్రీ దేశపాండే తెలిపారు

తన అనుభవాలు వివరిస్తూ ఆగదిలో తనకు అనేకంబడిసేవ్ బాగా కొట్టినారని ప్రక్కగదులందుండి దెబ్బల శబ్దాలు భరింపలేని అరుపులు వినిపించినవని తనకు ఉదయం 8-30 నుండి సాయంత్రం 4 30 వరకు పైనగిని పోలీసు స్టేషన్‌లో ఆకలిగా ఇవ్వబడలేదని పేర్కొన్నారు

దేశపాండే పోర్చుగీస్ పోలీసులు తన్ను అనుమానపరచారని గాయపరచారని తనవద్దగల గడియారం పర్సు డబ్బును తీసుకొన్నారని ఒక సైనికుడు తుపాకి మొనతో మొహంపై పొడిచాడు అన్నాడు

అరెస్టు చేయబడిన రెండవనాడు తనగదికి ఒక సోల్డరువచ్చి అరగంట సేపు కూర్చుండి కనీసం 81 దెబ్బలయినా కొట్టాడని వివరించాడు

బైటబడి పట్టుబడిన దొంగలు

సికింద్రాబాద్ సెంట్రల్ జైలులో

హైదరాబాద్, జూన్ 20

ప్రఖ్యాత దోపిడిదొంగ కైలాస్ సింగ్ విచారణ కోసమని ఇంకా ఇద్దరు సికింద్రాబాద్ సెంట్రల్ జైలు గోడ (ప్రాంత 19వ తేదీరాత్రి) 1 15 నిముషాలకు పారిపోయినారు అయితే వీరిని వనిగట్టి కాసేపాదాయం తిరిగి పట్టుకొన్నారు అదేరాత్రి) 2 1ం వరకు

ఉద్యోగులు తాము ప్రజా సేవకులమని భావించాలి

సర్వోదయ సిద్ధాంతాల్ని ఆకళింపు చేసుకొని దేశాభ్యున్నతి కృషి చేయాలని రాష్ట్రపతి పిలుపు

(స్వకీయ విలేఖరి)

హయి దాబాద్, జూన్ 20

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నేటి సాయంకాలం జూబిలీహాలులోగల గౌరవార్థం హయిద్రాబాద్ సివిల్ సర్వీసెస్ అసోసియేషన్ సభ్యులు చేసిన విందులో ప్రసంగిస్తూ తాము ప్రజాసేవకులమని భావించుకొనినర్వోదయ ఆదర్శాలను ఆకళింపు చేసుకొని ప్రజల దేశసంక్షేమానికి కృషి చేయవలసిందిగా ఉద్బోధించారు హక్కులకంటే కార్యకర్తల్ని ఎక్కువగా గమనిస్తూ గాంధీజీ మార్గంలో ప్రజలకు సేవచేయాలని ఆయన ఉద్బోధించారు.

నవనవనూజంలో రాష్ట్రపతి తదితర ఉద్యోగులందరూ ప్రజా సేవకులేనని గతంలో గ్రామంలోని చౌకీదారుకూడ తనకు తానుయజమానినని అనుకొంటుండేవాడని యిప్పుడా పరిస్థితి మారినదని రాష్ట్రపతి వివరించారు. నేటి ఉద్యోగులు పరిశోలకులేగాక సంక్షేమకార్యకర్తలుకూడ

వారిహక్కుల్ని రాజ్యాంగం పేర్కొన్నదని, యిప్పుడు వారిదృష్ట్యా గాక కార్యకలదృష్ట్యా ఆలోచించాలని రాష్ట్రపతి అన్నారు ప్రభుత్వోద్యోగులు యితర రంగాలలో పనిచేసే సేవకులవలెనే గాంధీజీయొక్క ఆదర్శాలు సర్వోదయ ఆశయాలు ఆకళింపుచేసుకొని ఉండాలని ఆయన అన్నారు

నిజానికి సేవకులు రక్షణల విషయం శ్రద్ధవహించాలని ఆయనన్నారు హక్కుల్నే పేర్కొంటూ కార్యకర్తల్ని విస్మరించడం అనేది ప్రస్తుతి ప్రబంధ పరిస్థితికి కారణమని ఆయనన్నారు

స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వం ప్రజాసేవాదర్శాన్ని వారి ముందుంచినది. ఈమార్పుదేశంలోని ప్రతిఉద్యోగికి అలవడాలని ఆయనన్నారు

సివిల్ సర్వీసెస్ వారు రాష్ట్రం యొక్క మార్పు కాలంలో ఒనర్చిన సేవాపరతకు ఆయన జోహార్లు అర్పించారు భారతప్రభుత్వం ప్రత్యేకముండి సివిల్ సర్వీస్ సాఫల్యాన్ని గ్రహించినది బాగుంటా సంచిజ్ఞానం అనుభవగలవారు వారు ప్రభుత్వం మారడంతో తమ ప్రభుభక్తిని నూతనప్రభుత్వంవైపు త్వరగా మరల్చారు

సివిల్ సర్వీసెస్ సంఘ అధ్యక్షుడు శ్రీ ఎల్ ఎన్ గుప్త రాష్ట్రపతిఆహ్వానిస్తూ దేశసేవకు ఉద్యోగులు ప్రమాణం తీసుకొన్నారని, ఉద్యోగులు ప్రజలకు సన్నిహితంగా రావడమే గాక వారికోసమే తమ భవిష్యత్తు ఉన్నదని నిర్ధారణ చేసుకొన్నారని అన్నాడు కష్టించి పనిచేయాలని ప్రధాని పిలుపును అందుకొని శ్రేయోరాజ్య సాధనకై శక్తికొలది శ్రమిస్తున్నారన్నారు

ఈ విందుకు ముఖ్యమంత్రి రామకృష్ణారావు యితర మంత్రులు స్పీకర్ వైద్యా, ప్రధాన న్యాయమూర్తి శ్రీపతిరావు పాల్గొన్నారు 500 మందితన్న తోడ్యోగులు హాజరైనారు

మునీరాబాద్‌కు రాష్ట్రపతి ప్రయాణం

ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారితో కలసి రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నేటిరాత్రి రైలులో బయలుదేరి హోస్పేట్ మరియాడు మార్గంలో మునీరాబాద్‌లో ఆగుతారు హోస్పేట్‌కు 3 కోట్ల ప్రయాణంలో ఆయన తుంగభద్ర ప్రాజెక్టు పనులను పరిశీలిస్తారు తిరిగి శుక్రవారం ఆయన హయిద్రాబాద్ వస్తారు హంపి శిథిలాలకూడ చూసి తుంగభద్రడాం మైసూరు ప్రక్కనకల ప్రభుత్వ అతిథిగృహం "వైకుంఠ"లో తన గౌరవార్థం ఎర్పాటుచేసే విందులో పాల్గొంటారు

సంగెంలో రాష్ట్రపతి సోదరిస్నానం

హైదరాబాదు, జూన్ 20

సూర్యగ్రహణ సందర్భంలో నేటి ఉదయం సంగంవద్ద రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ సోదరితో కలసి సుమారు 5 వేలమంది స్త్రీ పురుషులు స్నానమాచరించారు

రాష్ట్రపతి సోదరికొరకు ప్రత్యేకంగా ఒక గుడారం నిర్మించి దీనిలో ఒక కృతిమకొలను ఏర్పాటు చేశారు (స్వ వి)

సిరిపురం కాంగ్రెస్ కమిటీ

ఖమ్మం, జూన్ 21

సిరిపురం గ్రామకాంగ్రెస్ కమిటీ కార్యవర్గం పూర్తిగా మహిళలు దీనికి శ్రీమతి జంగా అనసూయమ్మ అధ్యక్షురాలు, వి వరలక్ష్మి కార్యదర్శి మిగతా బాధ్యులు సభ్యులు ఉపాధ్యక్షులు (ఎ-ఎన్-ఎస్)

హమ్మద్ నగర్ నియోజక వర్గంనుండి ఎమ్ స్వామినారాయణ పికింద్రాబాద్ మునిసిపాలిటీకి పోటీ లేకుండా ఎన్నికయినారు

(యు-పిఐ)

జంతువుల విచిత్ర వైఖరి

జైపూర్, జూన్ 20

జైపూర్ జంతు ప్రదర్శశాల యందలోగల సింహాలు, పెబ్బులులు మామూలుగా తమకు ఉదయం యిచ్చే మాంసాన్ని ఆకలితో కబళిస్తూ మరి నేటి ఉదయం దానిని ముట్టలేదు ఈ జంతువులు సూర్యగ్రహణం ప్రారంభమయ్యేముందే కొంచెమే మాంసాన్ని తిన్నవని తదుపరి ముట్టనేలేదని అక్కడి మనిషి చెబుతున్నాడు,

కోతులు తమ అల్లరిని విడనాడి అర్ధనిమీలిత నేత్రాలతో కూర్చున్నవి ఈ చర్యలకు కారణాలేమిటో తెలియరావడం లేదు

శిఖరాగ్ర చర్చలు

పెక్కు అంశాలపై నాలు రాజ్యాల విదేశాంగ మంత్రుల అంగీకారం

సాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 21

నాల్గు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులు వచ్చేనెల జెనీవాలో శిఖర స్థాయి సమావేశపుటకు సంబంధించిన పెక్కుఅంశాలపై అంగీకారానికి వచ్చారని అధికారవర్గాలు తెలుపుచున్నవి

నేడు నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగమంత్రులు మూడుగంటలసేపు సమావేశమయినారు రష్యా విదేశాంగమంత్రి మాలటోవ్ ఫ్రాన్స్ విదేశాంగమంత్రి పీనే బ్రిటిష్ విదేశాంగమంత్రి మాక్‌మిలన్ యు-ఎస్-స్టేట్ సెక్రటరీ ఆహ్వానంపై గతరాత్రి పసిఫిక్ క్లబ్‌లో సమావేశమైనారు జాన్ ఫాస్టర్ డల్లస్ మీద గౌరవార్థం విందుచేశారు ఈసమావేశంలో చర్చకువచ్చిన కొన్నిఅంశాలపై అభిప్రాయాన్ని తెలిపేముందు తమప్రభుత్వంతో సంప్రదించవలసి ఉంటుందని మాలటోవ్ అన్నాడు ఈవరాలు తెలిసినవి

సోవియట్ బ్రిటిష్ ఫ్రెంచి రాయబారులు తిరిగి వాషింగ్టన్‌లో కలసి స్టేట్ డిపార్టుమెంట్ అధికారులతో చర్చించిన అనంతరం జూలై 18 ప్రారంభం కావలసిన శిఖరాగ్ర చర్చలు తుదిమార్పాట్లు చేస్తారు-

నలుగురు విదేశాంగ మంత్రులు వీరివేసువన్నల విదేశాంగమంత్రులు చర్చించాలో లేక ఎవరు చర్చించుట కనుకో నిర్ణయించవలసిన తమప్రభుత్వాల అధికారులేనని అంగీకరించారని నిశ్చయమైన దస్తూరాం ప్రస్తుతం సాన్‌ఫ్రాన్సిస్కోలో ఉన్నవంకలాలు తమలుపుకు విదేశాంగమంత్రులు తిరిగి సమావేశమయ్యే అవకాశం లేదు ఇందులో గతరాత్రిజరిగినచర్చలు చారా సుహృద్భావ ధోరణిపై నడచినవి

ఆంధ్రరాష్ట్రంలో భూమి పన్నులు

హెచ్చింపుకుఆంధ్రప్రభుత్వ నిర్ణయం

కర్నూలు, జూన్ 20

ఆంధ్రమంత్రివర్గం నేడు సమావేశమై మెట్టభూములపై 25 శాతి, పల్లపు భూములపై 18 3/4 శాతి పిలితీస్తూ పన్నులు హెచ్చించడానికి నిర్ణయించినది ఈ రెండూ కలసి వీటా రు 40 లక్షల ఆదనపు రాబడిని కల్గించునని అంచనా చేయబడింది

సేద్యానికి ప్రభుత్వపిలిని విధించి గింపుకొనే మెట్టభూములపైనే పిలితీయవ పన్ను విధించబడును

ప్రస్తుతానికి తుంగభద్ర ప్రాజెక్టుపై గలభూములకు ఈహెచ్చింపుకర్తించదు

ప్రస్తుతంకాలక్రమేణ వస్తూయిస్తున్న ఇనాం భూములపై పన్నులు రైతువారీ భూమి పన్ను స్థాయికి హెచ్చించడానికి కౌనసిల్ తేవాలని కూడ మంత్రివర్గం నిర్ణయించినది దీనివలన ఆంధ్ర ప్రభుత్వానికి రు 50 లక్షల ఆదనపు ఆదాయం వస్తుందని ఆశించబడుతున్నది

కేంద్ర ప్రభుత్వ పునరణ మంత్రాల చట్టాన్ని ఆంధ్రరాష్ట్రానికి కూడ విస్తరింప చేయాలని మంత్రివర్గం నిర్ణయించినది జూలైలో జరిగే సెప్టెంబరు సమావేశంలో ప్రభుత్వం తమ ఒక తీర్మానాన్ని ప్రతిపాదిస్తుంది

ఎస్టేట్లు అనే పదానికి నిర్వచనంలో ఇనాం చేరేటట్లు మద్రాసు ఎస్టేట్ల భూమి చట్టాన్ని సవరించాలని ప్రభుత్వం లోగడనే నిర్ణయించింది

తమవన్నుల హెచ్చింపుకలన బడ్జెటులో గల రెండున్నర కోట్ల లోటులో కొంతభాగం పూడగలదని ఆశించబడుతున్నది.

వచ్చేచలికాలంలో సంభవం కావచ్చు

మాస్కో, జూన్ 31

సోవియట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్ భారతదేశానికి వచ్చుటకు అంగీకరించారు

మార్షల్ బుల్గానిన్ బహుశః వచ్చే శీతాకాలంలో రావచ్చును అని ప్రధాని నెహ్రూ నేడుతెలిపారు

సోవియట్ యూనియన్ అంతర్భాగాన్ని పర్యటించి మాస్కో నగరానికి వచ్చిన తర్వాత నేటి మధ్యాహ్నం రూడవమారుగా సోవియట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్‌తో రెండుగంటల సేపు నెహ్రూ చర్చల జరిపారు ఈ చర్చల తదనంతరం పత్రికా ప్రతినిధులు ప్రశ్నించగా పై అంశాన్ని వెల్లడి చేశారు

నెహ్రూ నేటి సమావేశంలో మార్షల్ బుల్గానిన్‌కు తన సోవియట్ పర్యటన తర్వాత పర్యటిన అభిప్రాయాల గూర్చి తెలిపిఉంటారని భావించబడుచున్నది. నెహ్రూకు బ్రిటిష్ ప్రధాని ఈడెన్ ఆహ్వానించి ఉండటం సోవియట్ నాయకులతో జరిపిన చర్చల పై జాబితాన్ని తెలుసుకొనుటకని ఈడెన్, నెహ్రూ సమావేశం జూలై 18వ తేదీనాలో ప్రారంభం కాబోయే శిఖరాగ్రచర్చలపై ఎక్కువ పరిజ్ఞానాన్ని పొందగలరని తలచబడుచున్నది- మార్షల్ బుల్గానిన్ తెనీనా సంప్రదింపులలో సోవియట్ ప్రభుత్వం అనుసరించేవిధానాన్ని తెలిసి అతని అభిప్రాయాల గ్రహించి ఉండవచ్చునని కొందరు నేటి చర్చలపై దోహిస్తున్నారు.

ఆర్థిక రంగంలో ఇండియా సోవియట్‌రష్యాల సన్నిహిత సహకారం గూర్చి కూడా ఈ చర్చలలో పరిస్తావన రావచ్చునని సాంకేతిక శిక్షణకై భారతీయ నిపుణులు సోవియట్‌రష్యాకు మరుమ్మంపు పంపబడవచ్చునని తలచబడుతున్నది లేదంటే నెహ్రూ బుల్గానిన్‌చర్చలు సంపూర్తియై ఢిల్లీ మాస్కోలనుండి ఒకేసారి సమస్తిపక్షమున తెలుపబడగలదు (యు-పి ఐ)

గోవా విముక్తి సమస్య

సత్యాగ్రహమే మార్గంకాదని శ్రీ ధేబర్

ఇందోర్, జూన్ 21

ప్రస్తుతం గోవా విముక్తి ఉద్యమంలో కాంగ్రెస్‌వాదులు పాల్గొనరాదని, భారతప్రభుత్వం పూర్తిసమస్యను పరిశీలిస్తున్నదని కాంగ్రెస్ అధ్యక్షులుశ్రీ ధేబర్ తెలిపారు

"విముక్తి ఉద్యమాన్ని కాంగ్రెస్ బలపరుస్తుంది కాని సత్యాగ్రహంలో పాల్గొనడమే ఈ ఉద్యమాన్ని బలపరచడం కాదు" అని అన్నారువీరు.

పత్రికా ప్రతినిధుల వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్‌వాదులు గోవా విముక్తి ఉద్యమాన్ని తప్పక బలపరచగలరని అన్నారు "ఈ ఉద్యమాన్ని బలపరచుటకు రెండు ప్రధానమైనపద్ధతులున్నాయి. ఒకటి రాయబార లేఖా సంబంధమైన పద్ధతులద్వారా రెండవది ప్రత్యక్షంగా ఉద్యమంలోపాల్గొనడం ప్రభుత్వం పోర్చుగీస్ ప్రభుత్వపీడనలో సంప్రదింపులద్వారా తమను న్యాయ పరిష్కరించవలసి వస్తున్నది ముమ్మరించు పద్ధతులు ఎట్టిపరిస్థితులలో అలోచిస్తున్నది కాబట్టి ప్రత్యక్షసహకారం ప్రశ్నే ఇప్పుడు తలెత్తదు" అని స్పష్టీకరించారు

కాంగ్రెసులోని వివిధదాలనూర్చి సిద్ధాంతాలపై వివిధదాలంటూనంస్థలో లేవని వ్యక్తిగత వివిధదాలు దేశసంక్షేమాన్ని అరికట్టే సంస్థకు అవకాశాలు కావని అన్నారు అవడి మహాసభ తీర్మానం ఉద్దేశిస్తున్న సోషలిస్టుసమాజ నిర్మాణానికై నూతన వాతావరణాన్ని సృష్టించడానికి కాము దేశాన్ని పర్యటిస్తున్నామని వర్గరహిత సమాజ అభిప్రాయంపట్ల ప్రజలలోఆసక్తినిఅధికం చేయడంలో కృతకృత్యమవుతున్నామని తెలిపారు ధేబర్.

"నిరుద్యోగ దారిద్ర్య అజ్ఞానాలు దేశంలోనుంచే మనం సాధించుకొన్న స్వాతంత్ర్యాన్ని నిలుపుకొనలేము వీటిని మనం తొలగించవలసిఉన్నది మనం అభివృద్ధిచెందడానికై కొంత త్యాగాన్ని చేయవలసిఉన్నది కష్టించి పనిచేయాల్సి ఉన్నది ప్రజలు స్వచ్ఛందంగానైనా లేక విధిగానైనా ఇందుకు పూనుకోవాలి కాంగ్రెస్ ఉద్దేశిస్తున్న లక్ష్యం ప్రజలు కష్టించి సాధింపవలసినదే ప్రజలు సహకారమివ్వనిది ప్రభుత్వం ఏమీ చేయజాలదు శాంతిసమానత్వం కావాలి"

నక్షత్రాలలోనికి ప్రయాణం

అమెరికా మహిళకు ఇన్సూరెన్సు షరతు

లండన్, జూన్ 20

నక్షత్రాలలోనికి వెళ్ళగోరుతున్న ఒక అమెరికా స్త్రీకి ఇన్సూరెన్సు చేయడానికి ఒక బ్రిటిష్ ఇన్సూరెన్స్ కంపెనీ అంగీకరించినది కాని "తిరిగి రాకపోవడం జరగకపోయినట్లు ఋజువు కాదు" అని షరతుపెట్టింది

ఈమె అమెరికా ఇంటర్ ప్లానెటరీ సొసాయిటీ ఖగోళయాత్రలో తన పేరును నమోదుచేసినది

గణేష్ మెడికల్ హాల్
సుల్తాన్‌బజార్, హయిదరాబాద్-(ద)
ప్రఖ్యాతిచెందిన కెమిస్టులు
గ్రామముల ఆర్డర్లకు వెంటనే పంపబడును.
మీకు కావలసినవి మాకు వ్రాయండి.
మీరు డబ్బు తీసుకొనవలసినదు.

రాష్ట్రపతిరాకకు వరంగల్‌లో ఏర్పాట్లు

వరంగల్, జూన్ 21

చారిత్రాత్మకమైనవరంగల్ పట్టణానికి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ రానున్నందున్నందర్భంలో ఏర్పాట్లుచురుగ్గా జరుగుచున్నవి

రాష్ట్రపతి జూలై 4వ తేదీ ఉదయం 9గంటలకు ప్రత్యేకరైలులోవస్తారు జిల్లాపోలీసుల వందనాన్ని స్వీకరిస్తారు

వరంగల్‌లో ఉండే మూడు గంటలలో రాష్ట్రపతి వరంగల్ చారిత్రాత్మక కోటను సందర్శించి కాకతీయ సామ్రాజ్యపు పురావస్తు సంపదను తిలకిస్తారు హనుమకొండలోని ప్రతాపరుద్ర రాజా జ్ఞాపక చిహ్నంగా గల వెయ్యి స్తంభాల దేవాలయాన్ని కూడ సందర్శిస్తారు కళాశాల ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగే సమావేశంలో వరంగల్ మునిసిపాలిటీ పౌరసన్మానం చేస్తుంది నగరం ఈ సందర్భములోఅలంకరించబడుతున్నది మధ్యాహ్నం రాష్ట్రపతి ప్రత్యేక రైలులో కొత్తగూడెం వెడుతారు

[ఎ ఎన్ ఎస్]

డాక్టర్ యస్ యం లుఖ్మాన్

దక్షిణ భారతములో ప్రఖ్యాతి గన్న షోరూం

కంటి అద్దములు తయారు చేయుటలో కంటి పరీక్షా నిపుణితలో

జనతా ఆప్టిషియన్స్

ఇచట స్వంతము డాక్టర్ లుఖ్మాన్‌గారే కంటి పరీక్ష చేయుదురు దీని ప్రారంభోత్సవము 1954 మే మొదటి తేదీన గౌరవనీయ, హయిద్రాబాదు రాష్ట్ర ఆరోగ్య మంత్రి గారిచేత కావింపబడెను దేశపు ఒకేఒక ఈ షోరూంలో ఏలాటి సందడి లేక ప్రశాంత ప్రదేశములో గొప్ప పురుషులు మహిళలు తమ నేత్ర పరీక్ష చేయించుకొనవచ్చును ఇతర డాక్టర్లచే కంటి పరీక్ష చేయబడిన వారు కూడ వారి అభిప్రాయానుసారము ఇతర కంటి అద్దములు చేయు వారి ధరకన్న తచ్చు ధరలో సిద్ధ వరచి ఇవ్వగలము

వేద మరియు విద్యార్థి, విద్యార్థినులు, ఉపాధ్యాయులలో తగినట్లుగా కన్సెషన్ ఇవ్వబడును

నిజమైన అడ్రసు జ్ఞాపకము ఉంచుకొనుడు

మేనేజరు షోరూం

జనతా ఆప్టిషియన్స్

ఆబిడ్ రోడునుండి మోజంజాహి మార్కెటుకు పోవు రోడు నిజాంపాహిరోడ్డు సమీపము మురళీధర్ బాగ్ ప్రక్కన న్యూవసంత్ విహార్ లాడ్జ్ యెదుట

మా షోరూంలో ప్రవేశించునపుడుబోర్డుపై డా॥ లుఖ్మాన్ గారి పేరు తప్పక చూడండి. ఎందుకన మాప్రఖ్యాతిద్వారా లాభపడుటకు ఈ చుట్టు ప్రాంతాలు కంటి అద్దములు చేయు వారు క్రొత్తగా చేరినారు

ఫోన్ నెం 5277 హైదరాబాద్

శుభ్రత నం। ఆషాఢము॥ విడియ
ఉ 5-38 తదియ తె 3 31 పుష
న 10-33
సా వ 6-10 మే 7-42 వరకు

మనకోర్కె

నేడున్నట్లు అమీరీ, గరీబీ వుండవలెనని మనము కోరవద్దు కబీర్ దాస్‌వంటి గరీబు లంమనం కావలెనని కోరుకుందాము

కబీర్ స్థితిగలవాడు కాకుండెను. అతడు పేదవాడై వుండెను, మగ్గం పనిచేస్తూవుండెను, కూలి దొరుకుచుండెను ఆ మజూరియే అతడికి అమృత పానముగా వుండెను.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 జూన్ 22

బుధవారము

ద్వితీయ ప్రణాళిక

ప్రథమ పంచవర్ష ప్రణాళిక కాలము పూర్తి కాక పూర్వమే ద్వితీయప్రణాళికనుసిద్ధంచేయుటకై ప్లానింగ్ కమిషన్ సర్వశక్తులా ప్రయత్నిస్తున్నది త్వరపడుటవలన జరిగే పొరపాట్లను దూరంచేయుటకై చాలా ముందుగానే ప్రయత్నాలు ప్రారంభమైనవి 1955 అక్టోబరు, నవంబరు మాసం వరకు చిత్తు ప్రణాళికను సిద్ధం చేసి ప్రజాభిప్రాయసేకరణకై దాన్ని ప్రచురించి పార్లమెంటు ముందు ప్రవేశపెట్టెదరు ఈ ప్రకారం అమలుజరిగితేనే 1956 మార్చివరకు అంతిమ స్వరూపంలో ప్లాను సిద్ధమయ్యే అవకాశ మేర్పడగలదు.

అన్ని యితర స్టేట్లవలెనే హైదరాబాద్ స్టేటులో స్టేటు ప్లానింగ్ బోర్డు యేర్పడియున్నది స్టేటుప్లాను సిద్ధమైన తరువాత దానిముందుకుచర్చకు రాగలదు. అప్పుడు స్టేటు ప్లానింగ్‌బోర్డువారు స్టేటు ఆర్థిక శక్తిని, ప్లానుకు సంబంధించిన ప్రధానాంశాలను, అందులో చేర్చబడిన ముఖ్యమైన అభివృద్ధిస్కీములను చర్చించి అవసరమని భావిస్తే అందులో మార్పులను సూచించెదరు. ఈ నాల్గుదశలలో చర్చలు జరుపుటకై వివిధస్టేట్లకు అప్పుడే తేదీలు నిర్ణయమైనవి అన్ని రాష్ట్రాలలో ఆగస్టు 15వ తేదీ వరకు చర్చలు ముగిసి ఆగస్టు నెలాఖరువరకు అంతిమ స్వరూపంలో స్టేటు లో ప్లాను ను ప్లానింగ్ కమిషన్‌కు అందజేసెదరు. అప్పుడది జాతీయ ప్రణాళికలోచేర్చబడును ఈ విధంగా సరియైన విధానాన్ని యేర్పాటుజేసి ప్లానింగ్ కమిషన్ వారు ముందంజ వేస్తున్నారు హయిద్రాబాదుస్టేటు ప్రణాళిక నిర్ణయతేదీల ప్రకారమే సిద్ధమగుచున్నట్లు తెలియవస్తున్నది

కేంద్ర మరియు స్టేటుప్రభుత్వాల ద్వితీయ ప్రణాళిక యొక్క మొదటి సంవత్సరములో అమలులోనికి రానున్న స్కీముల ఆర్థిక విషయానికి అధిక ప్రాముఖ్యం నివ్వవలెను ప్లానులో చేర్చబడిన అంశాలను శిలాక్షరాలుగా భావించ నవసరము లేదనియు అవసరాన్ని బట్టి మార్పులు చేసుకొనే అవకాశ ముండగలదనియు పండిత నెహ్రూ సెలవిచ్చినారు అందుచే మొదటి సంవత్సరములోని యేస్కీములు చేర్చవలెనో నిర్ణయించినచో యితర స్కీములు వివరంగా తయారు చేయుటకు అవకాశం లభించగలదు

ద్వితీయ పంచవర్షప్రణాళిక సిద్ధమగుచున్నను యెన్నడో అంగీకరింపబడిన నందికొండ (నాగార్జున) ప్రాజెక్టు యొక్క అంతిమ ఆమోదాన్ని బడయక పోవుట బింతగానున్నది. హైద్రాబాద్ స్టేటులో రెండు వారాలపాటుంటున్న రాష్ట్రపతి నందికొండ ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించిన మేలు

న్యాయవాదుల మహాసభ

రషీద్ సిద్దికీ ప్రసంగం

హైద్రాబాద్, జూన్ 21

లేడీ హైదరీక్లబ్‌లో ఏర్పాటుచేయబడిన బిందులో హైద్రాబాద్ రాష్ట్ర న్యాయవాదుల సంఘ ప్రధాన కార్యదర్శి రషీద్ సిద్దికి హుసేన్ ప్రసంగిస్తూ ఈ సంఘంవట్ల ప్రధాన న్యాయమూర్తి శ్రీపతిరావు పాల్గొన్నారు తీసుకొంటున్న శ్రద్ధకు జోహార్లు చెప్పారు లాయర్లు పనుష్టిగా కలసిఅవకాశాన్ని కల్గించడానికి ఈ సమావేశం ఎర్పాటు చేయబడినదని ఆయనన్నారు లాయర్ల సమస్యలు, వారు అనుభవాన్ని పర్చించి భవిష్యత్తులో వారి నడవడిని దూపొందించడం ఈసమావేశ కర్తవ్యం వివిధ రాష్ట్రాల మధ్య వ్యత్యాసానంతరద్దు కావాలనే తీర్మానాన్ని ముఖ్యమంత్రి అంతటివాడేఅభినందించారు కోర్టుఫీజుపై కూడ ఒక తీర్మానం వుంది "ఆర్థిక చిక్కులకు లోనయిన సామాన్య మానవుడు వినోదాత్మక సినిమాలు, బిందులను గాని కోర్టులో కిటీకీషాను పెట్టడాన్ని గాని ఒక్కదానినే చేయగలుగుతున్నాడు రెండూ చేయగల స్థితిలో లేడు అతడు కోర్టులో ఫిర్యాదుచేస్తే తన స్నేహితులు అనుపట్ల శ్రద్ధ చూపలేద , భార్యతన పరిస్థితులాలు తేలేదని దెప్పుతారు [సప్పు"]

చిరుతపులి బీభత్సం

ఇరవురి మృతి నలుగురికి గాయాలు

కర్నూలు, జూన్ 20

ఇక్కడకు 20 మైళ్ళ దూరంలో ఓరవకల్ ఫిర్కాలోగల సాతనపల్ గ్రామంలోగల ఆవు అడుగుల చిరుతపులి యొడుగొట్టగా యిరువురు చనిపోవడం, నలుగురు గాయపడటం జరిగింది

ఈచిరుతపులి సమీప అడవిలోనుండి వచ్చినట్లు అనుమానించబడుతున్నది ఇది జూన్ 18వతేదీన ఆరుగురిని గాయపరిచింది గ్రామముననబ్ తహసీల్దారు ఆక్కడికి తుపాకితోవచ్చి చిరుతపులిని కాల్చివేశారు

గాయపడిన ఆరుగురిలోకుబ్బిగాడు (25), సోమన్న (40) లను జనరల్ ఆసుపత్రిలో చేర్చుకొన్నారు కుబ్బిగాడు గాయాలకు చనిపోయాడు కొత్త పక్కిర్వాడు ఆగ్రామంలో చనిపోయాడు

అమెరికా సమాచార కార్యాలయంవారు

జూన్ 20వ తేదీ ఆదివారంనాడు ఏర్పాటుచేసే కొంతి కార్యాలయాలకు అణుశక్తి అనే అంశముపై ఏర్పాటు చేయబడిన ప్రదర్శనకు నిదాంకశాలాలలోని సాలార్జంగ్ హాలులో ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు ప్రారంభోత్సవం చేస్తారు

పుదుచ్చేరిలో ఎన్నికలు

మూడు పార్టీల పోటీ

పుదుచ్చేరి, జూన్ 21

నాలుగు మాజీ విదేశీ స్థావరాలైన పుదుచ్చేరి, కారైకల్, మాహె, యానాంలలో ఎన్నికలు మాజీ ఫ్రెంచి ఇండియా భూభాగంలో జరిగే ఎన్నికలలో ప్రధాన దళ నేడు సమాప్తమైనది 22 స్థానాల రాష్ట్ర ప్రతినిధిసభకు 82 మంది నామినేషన్లను దాఖలుచేశారు పుదుచ్చేరిలోని 102 మునిసిపల్ స్థానాలకు 351 మంది పోటీచేస్తున్నారు

నామినేషన్ పత్రాల పరిశీలన జూన్ 22వ తేదీన జరుగుతుంది ఉపసంహరణకు తుది గడువు జూన్ 25

కాంగ్రెసు గాక మరికొందరు యితర పక్షాలు ఎన్నికలలో పాల్గొంటున్నవి అధికార కాంగ్రెసుగా పుదుచ్చేరి జిల్లా కాంగ్రెసు పాల్గొంటుండగా శ్రీ సెల్లేన్ నాయికర్ నాయకత్వంలో పుదుచ్చేరి జాతీయ కాంగ్రెసు పనిచేస్తున్నది కమ్యూనిస్టు పార్టీతో కూడియున్న వీరుల్స్ ఫ్రంటు మరొకపార్టీ, ఇవి అసెంబ్లీ మునిసిపల్ స్థానాల రెండింటికీ తన అభ్యర్థుల్ని నిలిపింది

ఈ మూడు పార్టీలుగాక చాలమంది స్వాతంత్రులుకూడ ఎన్నికలలో పాల్గొంటున్నారు

పుదుచ్చేరి రాష్ట్రప్రాతినిధ్య శాసనసభకు 39 మంది సభ్యులు వివిధమునిసిపల్ కౌన్సిళ్ళకు 300 మంది సభ్యులు ఎన్నికలోఎడవలసివుంది ఎన్నికలు జూలై 18 నుండి 23 వరకు జరుగును

ఈ ఎన్నికలలో తాము గెలుపొందాలంటే తమలో తమకు పూర్తి ఐక్యత ఉండాలని పుదుచ్చేరిలోను కాంగ్రెసువాదులు భావిస్తున్నారు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ రాయబారాలతో సెల్లేన్ నాయికర్ అధ్యక్షుడుగా ఈఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల్ని ఎంచుకొనడానికి ఐదుగురు సభ్యులతో ఒక ఎన్నికల కమిటీ ఎర్పాటుచేయబడింది

భూదాన, సంపత్తి దాన ఉద్యమం

శ్రీ చుండి జగన్నాథంగారి విజ్ఞప్తి

సుల్తానాబాద్, జూన్ 20

భూదాన కార్యకర్త శ్రీ చుండి జగన్నాథంగారు స్థానిక మాధ్యమిక పాఠశాలవద్ద సంపత్తి దానంగురించి ఉపాధ్యాయుల సమావేశంలో ప్రసంగించారు ఆయన భూదానం, సంపత్తి దానాలమహత్యగల సామ్యాన్ని పేర్కొని దేశప్రజల అంతిమ వాంఛితాన్ని ఎ విధంగా పొందాలో వివరించారు వినోబాజీ కృషివలన సాంఘిక విప్లవాన్ని సాధించగోరే ప్రజాకార్యకర్తల వాంఛితాలు ఈడేర్చడానికి ఉద్దేశించబడిన వన్నారు

ఈ సమావేశానికి అధ్యక్షతవహించిన హెడ్ మాస్టర్ భూదాన,సంపత్తి దాన ఉద్యమాల మానవత్వ దృక్పథాన్ని వివరించారు

ఉపాధ్యాయులు సంపత్తి దానపత్రాలను నింపి ఈ ఉద్యమానికి తమ భాగాన్ని యిచ్చారు వినోబాజీ కృషిలో పాల్గొనడానికి వారు సంసిద్ధతను వెలిబుచ్చారు

గాంధీ ప్రాథమిక పాఠశాల

సికింద్రాబాద్ జూన్ 21

జూన్ 19వ తేదీ ఆదివారము ఉదయం కం 8-30 లకు మహాత్మాగాంధీ ప్రాథమిక పాఠశాలలో చదువుచున్న బాలబాలికలు ఈ సంవత్సరము పరీక్షలో ఉత్తీర్ణులైన వారలకు శ్రీ అనంతుల రంగపాండు (సికింద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్) గారిచే బహుమతులివ్వబడినవి

తరువాత పాఠశాల ఉపాధ్యాయులైన శ్రీ బి నర్సింహనారాయణ శ్రీవద్మనాభన్‌గారలు విద్యాలోచన గురించి పాఠశాలఅభివృద్ధిని గురించిమాట్లాడిరి

మేయర్ గారు ఉపన్యసించుచూ తరగతులవారీగా పరీక్షలో ఉత్తీర్ణులైన బాల బాలికలకు ప్రశంసించుచూ, మున్ముందు ఇంకా ఎక్కువ శ్రద్ధతో చదువుకొని గొప్ప విద్యావంతులు కావలెనని ఉద్బోధించుచూ ప్రతి వీధి లో పాఠశాలలను నెలకొల్పి విద్యాజ్ఞానాభివృద్ధికి పాటుపడాలెనని కోరుతూ పాఠశాల గ్రంథాలయ కృషిని అభినందించుచూ ముగించిరి,

శాసన సభ్యురాలి రాజీనామా

కరూర్, జూన్ 20

మధ్యప్రదేశ్ శాసన సభ్యురాలు శ్రీమతి శాంత నమూల్కర్ శాసనసభా సభ్యత్వానికి రాజీనామాయిచ్చి భూదాన ఉద్యమంలో చేరినది, ఈమె గత 10 రోజులుగా ప్రస్తుతం కోరాపుట్టిజిల్లాలో పర్యటిస్తున్న ఆచార్య వినోబా భావే వెంటనున్నది ఈమె హిందూస్తాని కాలేజి సంఘానికి చెందినది

ముఖ్యమంత్రి పండిత్ శుక్లాకు వ్రాసిన రాజీనామా లేఖలో శాసన ప్రభుత్వంతో విభేదాలు రావడంవలన రాజీనామా చేయలేదని భూదానంపై వినోబా పిలుపును అందుకొన్నానని పేర్కొన్నది

అడవి జీవితపు దినోత్సవం

వనమహోత్సవ వారం చివరిరోజున జరగాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 20

వనమహోత్సవం వారములోని చివరి దినం జూలై 7న అటవీ జీవన పుదినంగా జరుపుకోవాలని ప్రజలకు కేంద్రీఆహార,వ్యవసాయశాఖ విజ్ఞప్తి చేసినది

రాష్ట్ర అధిపతులు, ముఖ్యమంత్రులు అటవీశాఖా మంత్రులు,వైస్ చాన్సలర్లకు కేంద్ర వ్యవసాయమంత్రి డా॥ పంజాబ్‌రావు దేశముఖ్ ఒక సర్క్యులర్‌ను జారీచేస్తూ దేశములో అడవి జీవితాన్ని పరిశీలించడానికి అవసరమయినచర్యలు గైకొనాలని కోర్కొన్నారు

విద్యార్థులు, పిల్లలు ఈవిషయమై శ్రద్ధచూపి వినోదయాత్రలకు వెళ్ళాలని సూచించబడింది

ఆంధ్రలోమునిసిపల్ కౌన్సిళ్లు

గడువు రెండుమాసాల పొడిగింపు

కర్నూలు, జూన్ 20

వచ్చే నవంబరు1న పూర్తికానున్న మునిసిపల్ కౌన్సిళ్ళజీవితాన్ని మరో రెండు మాసాలు పొడిగించడానికి ఆంధ్రమంత్రివర్గం నిర్ణయించింది

1956 జనవరి 1 న వచ్చే నూతన కౌన్సిళ్ళకు నకాలంలో ఎన్నికలు జరుగుతాయి

నూతన ఎన్నికల జాబితాల ప్రాతిపదికపై ఎన్నికలు జరపాలనే ప్రభుత్వ వాంఛిక వలన ఈకొద్దినకుయం పొడిగింపు జరిగింది

చంద్రనగర్ బస్తీ కాంగ్రెస్ కమిటీ

హయిద్రాబాదు, జూన్ 20

జూన్ 20 సోమవారం ఉదయము చంద్రనగర్ (రహీంపురా)లో బస్తీ కాంగ్రెస్‌కమిటీ వార్షిక ఎన్నిక జరిగింది బాబుదేవరావుకుల్‌కర్ని అధ్యక్షులుగా కే ఆర్ కృష్ణస్వామి కార్యదర్శిగా రామదేవశాస్త్రి, వం. రామచంద్రచౌహాన్, సుపేశ్వర్, శేషాచారి, ఎం వి రామస్వామిగారలు సభ్యులుగా ఎన్నికయినారు

నెహ్రూకు బ్రిటన్ ఆహ్వానం

రష్యాలో రాయబారి ద్వారా అందజేసిన పైనం

లండన్ జూన్ 20

బ్రిటిష్ప్రధాని సర్ అంథోనీఈడెన్ వచ్చేనెలలో జరిగే నాలుగుఅగ్రరాజ్యాల సమావేశానికి ముందుగా లండన్ వచ్చి చర్చలు జరపడానికిగాను భారత ప్రధాని నెహ్రూను ఆహ్వానించినట్లు అధికారికంగా ప్రకటించబడింది

బ్రిటిష్ రాయబారి సర్ విలియం హేటర్ మాస్కోలో ఈ ఆహ్వానపు లేఖను నెహ్రూకు అందజేసినట్లు ఈ వర్గాలు పేర్కొంటున్నవి

రష్యాలుండి తిరిగివస్తూ లండన్‌రావడానికి శ్రీ నెహ్రూ అంగీకరించినట్లు తెలుస్తున్నది రష్యాపై నెహ్రూ అభిప్రాయాల్ని ఈడెన్ వినగోరుతున్నాడని తెలుస్తున్నది

సంపూర్ణ సూర్యగ్రహణం

కారుమబ్బుల వలన పరిశోధనలు విఫలమైన వైనం

కొలంబో, జూన్ 20

సింహళంలో కనబడిన సంపూర్ణ సూర్యగ్రహణాన్ని పూర్తిగా మనుంచే అవకాశం ముగ్గురు హార్వర్డు విశ్వవిద్యాలయ శాస్త్రజ్ఞులకు మాత్రమే లభించింది వారు సింహళ ద్వీపంలోని వివిధ ప్రదేశాలలో శిబిరాలనేర్పాటు చేశారు హార్వర్డుఖగోళ పరిశీలనాలయ కొండ పక్కన శిబిరాన్ని యేర్పాటు చేశారు గ్రహణం 8 గంటల 10 నిముషాల 54 సెకండ్లకు ఎక్కువ స్పష్టముగా కనిపించింది జిలియమ్స్ కళాశాలకు చెందిన డా॥ డేవిడ్ పార్ ఇలా అన్నారు "శతాబ్దాలతరబడి కనబడని అద్భుతదృశ్యం ఇప్పుడు కనిపించింది"

హార్వర్డు శాస్త్రవేత్తల నాయకుడు డా॥ విలియం సింటన్ చాల పరిశోధనలు జయప్రదం అవుతాయన్నారు ఈ విషయంలో కొన్నివసులు నేడే పూర్తవుతవి

కాని తూర్పుతీరంలో పరిశోధనలు చేసే హేడన్ ప్లేసెజిరియంకు చెందిన అమెరికన్‌లు నిరాశకు చెందారు సంపూర్ణ సూర్యగ్రహణం కలిగినంతసేపు వారి శిబిరంవద్ద దట్టముయిన మేఘాలు ఆవరించియున్నాయి

సింహళంలోని తింనరక్‌కోడావద్ద సంపూర్ణ సూర్యగ్రహణం కనిపించినది- 1250సంవత్సరాల తరువాతి ఇట్టిగ్రహణాన్ని నేడు శాస్త్రజ్ఞులు చూడగలిగారు ఈగ్రహణ సందర్భంలోనాలుగు నిముషాలపాటు ఇక్కడ కట్టవగలే చిమ్మచీకటిగమ్మివేసింది కారుమబ్బుల వలన పరిశోధనలువచ్చిన వేలాది శాస్త్రజ్ఞులకు కొంత నిరాశకలిగింది ఆకస్మాత్తుగా చీకటిపడటంతో ఎంతవులు విచిత్రానుభూతినిపొందినవి

కొన్ని చోటులుగా వివిధ దేశాల వైజ్ఞానికులు అత్యంతాసక్తితో నేవి వుండినేడునంపూర్ణసూర్య గ్రహణాన్ని చూడడానికి చేసినప్రయత్నాలు చాల వరకువ్యర్థమైనవి గ్రహణంపట్టేముందు పశ్చిమదిశనుండివచ్చిన మేఘాలు సూర్యబింబాన్ని కప్పివుచ్చడంతో వైజ్ఞానిక శాస్త్రజ్ఞులు కొంత నిరాశచెందారు 2168కు పైగా రాని ఈ పెద సూర్యగ్రహణం గత 1250 సంవత్సరాలలో యెన్నడూ కలుగలేదు కేవలయంత్రాల పరిశోధనలు మాత్రం దీని వలన దెబ్బతినలేదు ఈ పరిశోధనలు ఇట్లా విఫలంకావడం చరిత్రలో అరవసారి

ఒక్క అమెరికా శాస్త్రజ్ఞులబట్టు మాత్రమే సంపూర్ణసూర్యగ్రహణాన్ని చూడగలిగింది

తెలుగు భాషాసమితి వార్షికోత్సవం

డా॥ చెన్నారెడ్డిగారి విజ్ఞప్తి

హైద్రాబాద్, జూన్ 20

తెలుగు భాషాసమితి వార్షికోత్సవ ఆహ్వాన సంఘాధ్యక్షుడు అయిన వ్యవసాయమంత్రి డా॥ ఎం చెన్నారెడ్డిగారు ఒకప్రకటనచేస్తూ హయిద్రాబాద్ ప్రజలు-ముఖ్యంగా తెలంగాణా ప్రజలకు ఒక విజ్ఞప్తిచేస్తూ సమితి కార్యకలాపాలలో ఎక్కువగాపాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర సాంస్కృతిక అభివృద్ధికి ఎక్కువగా కృషిచేయవలసిందిగా ఆయన పేర్కొన్నారు

సమితి దక్షిణ భారతావనిలోని సాంస్కృతిక సంస్థలలో ముఖ్యమైన దానిలో ఒకటని, ఆంధ్ర సాహిత్యం, సంస్కృతి, కళల అభివృద్ధికి ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారి నాయకత్వాన కృషి చేస్తున్నదని పేర్కొన్నారు ఈ సమితి తెలుగు సాహిత్యాభివృద్ధికి మెరుగుపెడుతూ సాంస్కృతిక ఉత్సవాలు మున్నగునవి జరుపుతున్నది అందు మొదటిది న్యూఢిల్లీ ఎర్రకోటవద్ద 1951న జరిగింది సమితి హైద్రాబాద్‌లోశాఖను తెరుస్తున్నది తనకృషి సలింపగలదనే ఆశిస్తున్నది

శ్రీమతి నర్మదాదేవిభూదానం

నాగర్‌కర్నూలు, జూన్ 21

భూదాన ఉద్యమానికి జీవనదానం చేసిన సాంఘిక సేవకురాలు శ్రీమతి నర్మదాదేవి రామస్వామిదేవాలయం వద్దగల తన 8 ఎకరాలభూమినిజాతీయ మాధ్యమిక పాఠశాలకు విరాళము ఇచ్చారు

భౌతిక సౌందర్యం, కంఠమాధుర్యం

స్టాక్‌హోం, జూన్ 20

ఇండియానుండి ఒక పురుషుడు 6 15 పౌన్‌ల ఖర్చుతో ఒక ఫోటోగ్రాఫ్‌లోనున్న స్త్రీ కంఠం మధురంగా ఉందో లేదోచూడడానికైస్టాక్‌హోంలోని ఒక మహిళకు టెలిఫోన్ చేశాడు

అతని టెలిఫోన్‌కు సమాధానం యివ్వగా 23 వండ్ల మిస్ సుశీన్ని జోర్క్‌తో అతడిలా అన్నాడు, "ఇది ఇండియా నుండి పిలుపు మాట్లాడు ఎదోఒకటి చెప్పు నీకంఠం ఎలాఉందో తెలుసుకోవాలనుకున్నాను-"

! ఇది కొన్ని రోజుల క్రితం జరిగింది- ఆ తర్వాత మిస్ జోర్క్‌కు ఇండియా నుండి ఒక ఎయిర్ మెయిల్ లేఖ వచ్చింది- కాని అందులో ఎమున్నదో ఆమె చెప్పడము లేదు-

8వ తరగతివరకు ఉచితవిద్య

ఆంధ్రప్రభుత్వ సూచన

కర్నూలు, జూన్ 20

8వ తరగతి వరకు రాష్ట్రములో ఉచితవిద్యను గరపాలనే సూచనను ఆంధ్ర ప్రభుత్వము పరిశీలించి నట్లు తెలుస్తున్నది

మంత్రివర్గ సూచనపై ఆంధ్రవల్లిక్ ఇన్‌స్టిక్షన్ డైరెక్టర్ వివరాలు సేకరించి ఈ విషయమై ఒకనివేదికను సమర్పించినట్లు తెలుస్తున్నది

ప్రభుత్వము యివ్వదలచు ఈ ప్రతిపాదన యోగ్యత ఆర్థిక యిబ్బందుల్ని పరిశీలిస్తున్నదని తెలుస్తున్నది

ప్రస్తుతము రాష్ట్రములో 5వ తరగతి వరకు ఉచితంగా పిల్లలకు విద్య గరపబడుతున్నది

గ్రహణ ప్రభావం!

కోయంబుత్తూరు, జూన్ 20

రామస్వామిఅనే మిల్లు కార్మికుడు రాత్రంతా పనిచేసి ఉదయమే యింటికి వెళ్ళినప్పుడు తలుపుతీయకపోవడంతో బయటనే ఉండిపోవలసి వచ్చింది-

గర్భంతో నున్న అతని భార్యను గ్రహణంపట్టిన సూర్యకిరణాల నుండి రక్షిస్తున్న అతని అత్తగారు తలుపుతీయడానికి నిరాకరించినది-

తనను లోనికి రానీయ వలసిందిగా రామస్వామినరాతనవరాయణు రాలైన అత్తగారిని వేడుకొన్నా తలుపుతీస్తే సూర్యకిరణాలు లోనికి చొచ్చుకొనగలవని, అప్పుడు అతని భార్యకు విరూపుడైన బిడ్డ జన్మించునని చెప్పింది-

రెండుమూడు గంటల తరువాత అతడు తిరిగి తలుపు తట్టగా లోనికి ఆహ్వానించబడినాడు-

కుంభ వృష్టికి యింక నేల మట్టం

గోరఖ్‌పూర్, జూన్ 20

ఉత్తర ప్రదేశ్‌లోని నదులు త్వరితంగా వర్షాలవలన పొంగిపోతున్నవి ఇక్కడ గతరాత్రి 7 4 అంగుళాల వర్షం పడింది అనేక యిండ్లు కూలిపోయినవి

ఆంధ్ర ప్రజాపార్టీ

సమావేశం నాయిదా

విజయవాడ, జూన్ 20

రేపు విజయవాడలో జరుగవలసి వున్న ఆంధ్ర ప్రజాపార్టీ కార్యవర్గ సమావేశం జూన్ 26న రాజమండ్రిలో జరగడానికి వాయిదా పడింది

ఈ సమావేశంలో జనరల్ ఎన్నికల తరువాత రాష్ట్రపరిస్థితి చర్చించబడి కాంగ్రెసులో విలీనం కావడమా, మానడమా అనే విషయాన్ని పరిశీలిస్తుంది

లేఖాస్త్రము

ఆయుర్వేద వైద్యాభివృద్ధి

ఆర్యా!

పేదలు గ్రామసీమల ఇష్టయమై యొక్కవ శ్రద్ధవహించి కోటానుకోట్ల ప్రజానీకముయొక్క వైద్యావసరాలు తీర్చుటకు గ్రామీణులకు సరియైన ఆరోగ్యసమన్వయపట్ల ఆయుర్వేద వైద్యులు శ్రద్ధవహించ వలయును

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ఆయుర్వేదవైద్యాన్ని ప్రోత్సహించడము అవసరమని ఎన్నో మారులు ప్రభుత్వాలకు వైద్యులకు ఉద్బోధించారు వీరికి ఆయుర్వేదంపైగల భక్తి శ్రద్ధలకు మనవజాలము

ఆయుర్వేద వైద్యులు ఐక్యమత్యముతో గ్రామసీమల్లో ప్రజలకు ఆయుర్వేద చికిత్సా సౌకర్యములు కలిగించిన కాలది సంవత్సరాలలో ప్రజల ఆరోగ్యసమన్వయపరిస్థితిని డానికి కనీసంకుండి శాస్త్రీయ వైద్యులు లభించగలరు పంచవర్ష ప్రణాళికలోని వివిధ ఆరోగ్యపథకాలు అమలులోనికి రావడముతో దరిద్రులు సూరగలవని ఆశించవచ్చును.

ఇప్పుడు వైద్యశాఖ క్రింద ఖర్చు అవుతున్న ధనములో ఐదవ స్వల్ప వెంత్తుమాత్రం ఆయుర్వేదానికి ఖర్చు పుతుంది కాబట్టి వైద్యులు వీటిపై యొక్కువ దృష్టితో ఆయుర్వేదాన్ని ముందుకు నడుపుటకు మనకర్తవ్యాన్ని దేశనాయకుల దృష్టికి తీసుకుపోవలసి వుంటుంది

ఇట్లు

డి హనుమంతరావు

సికింద్రాబాద్ | 18 6-55

మిట్టదొడ్డి గ్రామంలో దుండగుల చర్యలు

ఆర్యా,

మెదక్‌జిల్లా సిద్దిపేట తాలూకాలో జరిగిన మిట్టదొడ్డి గ్రామములో దుండగుల చర్యలు దొంగతనములు వివరీతముగా పెరుగుచున్నవి రక్షకార్యక్షేత్రములో కమ్యూనిస్టుల కాలములో గుండాలు దొంగతనములు, ఆస్తినష్టములు చేయుచుండిరి లోగడ యీగ్రామమున పోలీసునాకా యేర్పడి యుండెను నాకా తీసివేయగానే గుండాలు తిరిగి విజృంభించినారు. దొంగతనముల రిపోర్టులు పోలీసు కార్యాలయములో రికార్డయినవి కార్యాయిలు జరుగుచున్నవి ఎన్ని జరిగినా దుండగుల చర్యలు ఆగుటలేదు ప్రజలు మునాజరులో అన్నివిషయములను చేర్చి శ్రీ హోం మంత్రిగారికిని, శ్రీ డి ఎస్,పి ఎ ఎస్ పి గారలకును పంపుకున్నారు- ప్రభుత్వము వారు శాంతిభద్రతలను కాపాడుటకై సౌభ్యమైనంత తొందరగా మిట్టదొడ్డి గ్రామమున పోలీసునాకాను యేర్పాటు చేయుదురని విన్నవించుకొనుచున్నాము

17-6 55 | ఇట్లు

గ్రామ పంచాయతీ సభ్యులు

అయ్యవారి పల్లె పోస్టాఫీసు

ఆర్యా,

1955 జనవరి 26 వ తేదీన అయ్యవారిపల్లె గ్రామములో ప్రభుత్వము వారు పోస్టాఫీసును ఎర్పాటుచేసి మాకేగాక పరిసరగ్రామ ప్రజలకుకూడ చాల సహాయపడిరి కాని అత్యవసరముగ అందవలసిన 'మనీఆర్డరు' అనవసరముగ ఆలస్యమగుచున్నది దీనికి కారణము అయ్యవారిపల్లె పోస్టాఫీసును కొల్లాపురం సబ్ ఆఫీసు క్రిందకు చేర్చుటయే దీనివలన ఉదయం 12 గంటలకే రావలసిన పత్రములు, రాత్రి 7 గంటలకుగాని చేరుటలేదు. ప్రతిదినం రైమైళ్ళు నడచి వెళ్ళిరావలసిన 'రన్నర్' వర్షాకాలములో సాయంత్రములయందు నానాబాధలు పడవలసి వచ్చుచున్నది అందువలన ఈ ఆలస్యమును అనవసరప్రయాసను తొలగించవలయుననిన ఈ పోస్టాఫీసును వనపర్తిరోడు, సబ్ ఆఫీసు క్రిందకు చేర్చుకొనవలయును

ప్రజా అవసరములను తీర్చదలచుకొన్న మనప్రభుత్వము తీసికొన్న కార్యమును సత్వరముగ చేయవలయునని ప్రార్థించుచున్నాము

అయ్యవారిపల్లె | శ్రీధర
18 6-55 | రామనాథశర్మ

స్వార్థానికైమతాన్ని దోచుకోరాదు

ధర్మవరంలో శ్రీ జె. వి. నరసింగరావు గారి ఉద్బోధ

నిజామాబాద్, జూన్ 20

గత శుక్రవారంనాడు ధర్మవరం గ్రామంలో పోతులూరు వీరబ్రహ్మం దేవాలయానికి శంకుస్థాపన కానిస్తూ ఎవరుగాని మతాన్ని స్వార్థ ప్రతిష్ఠలకు, ప్రయోజనాలకు దుర్వినియోగం చేయడం కూడదని పి సి సి అధ్యక్షులు శ్రీ జె వి నర్సింగరావుగారు అన్నారు శంకుపేరుతో దేశ లాక్రమిండుకున్న రోజు లున్నాయి అ విధంగానే ఇండియాను ముస్లింలు ఆక్రమించుకున్నారు! చివరకు యిదే కారణంగా దేశ విభజన సంభవించింది అని శ్రీ నరసింగరావుగారు ప్రస్తావించారు

మతం పరమాత్మ సాక్షాత్కారానికొక మార్గం, విమతమైనా చివరకు లక్ష్య మదేనని ఆయన అన్నారు

అప్పుడప్పుడు దేవాలయం మసీదు దగ్గరగా ఉంది చర్చిల్లు కొంగోలగా ఉంది అనే ఆరోపణలు వస్తుంటాయి సెక్యులర్ భారతంలో మతం తన ప్రభావాన్ని ప్రభుత్వంమీద వినియోగించడం జరుగదు మతం వ్యక్తిగతమైనది మాత్రమే అని పి సి సి అధ్యక్షులన్నారు

"పాప పరిహారం పేరు చెప్పి మతాన్ని, దేవుళ్ళను దోచడం ప్రారంభమైంది వ్యక్తిగతస్వార్థంవల్ల ప్రయోజనముండదు సమాజంకోసం పని చేయాలి ఎవరి స్వార్థార్థం యీ దేవాలయం నిర్మిత మౌతున్నదో ఆ యోగి బోధనలను అమలు జరపాలి" అనే శ్రీ నరసింగరావుగారు ఉద్బోధించారు. (ఎ ఎన్ ఎస్)

నోబెల్ బహుమతికి అర్హుడు నెహ్రూ

డబ్లిన్, జూన్ 20

లండన్‌లోని మాజీ లేబర్ రాయబారి జనరల్ శంకర్ నోబెల్ బహుమతికై భారతప్రధాని నెహ్రూ పేరును నూదించారు నెహ్రూకు నోబెల్‌బహుమతి ఇచ్చేందుకు స్వీడిష్ నోబెల్ కమిటీ నిశ్చయిస్తే ఆసియాప్రజలు ఇది మనోస్థైర్య గౌరవంగా సంతోషిస్తారు [యు పి. ఐ]

కీల్పాక్‌లో క్రొత్త టెలిఫోన్ ఎక్స్ఛేంజి

మద్రాస్, జూన్ 20

1955 ఎప్రిల్ 30 వ తేదిన కీల్పాకులో క్రొత్త టెలిఫోన్ ఎక్స్ఛేంజిని నెలకొల్పడంతో కొన్ని టెలిఫోను నంబర్లు మారాయి. ఆవిధంగా మారిపోయిన టెలిఫోను నంబర్లు 1955 ఎప్రిల్ నాటి టెలిఫోన్ డైరెక్టరీలో పొందుపరచబడినాయి కీల్పాక్ ప్రాంతంలోని టెలిఫోను నంబర్లను పిలవడానికి యీ సమాచారాన్ని ముందుగా చూడాలని కోరబడింది ఆవిధంగా టెలిఫోను నంబర్లు మారిన టెలిఫోనులుగలవారు తమ కిచ్చిన టెలిఫోనులో పిలిచే మిత్రులకు తెలపకుండ ఈ మార్పును తెలియ పరచాలి

సామాజిక శ్రేయోభివృద్ధి కార్యక్రమాలు

బొంబాయి, జూన్ 20

పల్లెటి ప్రాంతీయ సామాజిక శ్రేయోభివృద్ధి కార్యక్రమాల కన్వీనర్లు ప్రభుత్వ సమావేశం గతవారము బొంబాయిలో కేంద్ర సాంఘికసంక్షేమ సంస్థ అధ్యక్షురాలు శ్రీ దుర్గాబాయి దేశ్‌ముఖ్ అధ్యక్షతన జరిగింది బొంబాయి, సౌరాష్ట్ర కచ్ ఈమూడు రాష్ట్రాలలో జరుగుతున్న 27 శ్రేయోభివృద్ధి కార్యక్రమాలు ఈ సమావేశంలో సమీక్షించ బడ్డాయి 417 గ్రామాలలో నివసించే సుమారు 4 లక్షలకుపైన జనాభాకు ఈ కార్యక్రమాల వలన లాభం కలుగుతుంది దేశంలో ఉన్న 330 జిల్లాలలోనూ, గ్రామప్రాంతాలలో నివసించేవారిలో కల్లు తెగువులయొక్క శ్రేయోభివృద్ధి నిమిత్తం నాలుగు క్రొత్త ప్రాజక్టులను అమలు జరుపాలని కేంద్రసాంఘిక సంక్షేమ సంస్థవారు ప్లానింగ్ కమిషన్‌కు ఇటీవల ఒక ప్రతిపాదన చేశారు

దేశ భాషా పత్రికల సంఘం

బొంబాయి, జూన్ 20

భారతీయ భాషావార్తా పత్రికల సంఘానికి 1955-56 కు శ్రీ ఎ ఆర్ భట్ అధ్యక్షుడుగా తిరిగి ఎన్నుకోబడినారు నిన్న ఇక్కడ జరిగిన సంఘ 14 వ వార్షిక సర్వసభ్యసమావేశంలో ఈ ఎన్నిక జరిగింది

ఫతిమానగర్‌లో హైస్కూల్

శ్రీ హయగ్రీవాచారిచే ప్రారంభోత్సవం

వరంగల్, జూన్ 20

వరంగల్ మునిసిపాలిటీ అధ్యక్షులు శ్రీ టి హయగ్రీవాచారి ఫతిమానగర్‌లో మిడిల్ స్కూల్ బాలుర ఉన్నతపాఠశాలకు ప్రారంభోత్సవం చేస్తూ విద్యాసంస్థల స్థాపనకు విస్తృత పరిజ్ఞానాభిరుచి రూపొందించిన ఫతిమానగర్ అధికారులు కాథలిక్ దృక్పథానికి జోహార్లర్పించారు

తాను గతసారి ఫతిమా బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవానికి అధ్యక్షత వహించినప్పుడు చూచబడిన శ్రమశిక్షణ ప్రశంసాపాత్రమయినదని ఆయనన్నారు విద్యార్థులు క్రమశిక్షణను ఉల్లంఘించడం సమాజం వారి నియమరహితమైన ప్రవర్తనలు ఎక్కువగా చూస్తుంటాము విద్యార్థులు దీని ఫలితంగా తగ్గిపోయింది అందువలన తలిదండ్రులు తమపిల్లలు మంచి నైతిక పరిజ్ఞానం, మానసిక శిక్షణ పొందేటట్లు సంస్థల్ని ఏర్పాటు చేస్తున్నారు గేర్లియల్ బాలుర ఉన్నత పాఠశాల ఈ విషయమై తలిదండ్రుల అభ్యర్థనకు అనుగుణంగా ఉంటుందనే ఆశిస్తున్నానని శ్రీ హయగ్రీవాచారి అన్నారు

ప్రజాసేవా పరాయణులప్రోత్సాహంతో మరికొన్ని ఇట్టిసంస్థలు నెలకొల్పబడగలవని ఆయనన్నారు 50 వేల రూపాయల విరాళమిచ్చి పాఠశాల నిర్మాణాన్ని గాపించిన భాజీపేటకు చెందిన విమల్ పెర్రోట్‌కు ఆయన జోహార్లు అర్పించారు

ఈ పాఠశాల తెలుగు, ఇంగ్లీషు మీడియంలలో 5 నుండి 8 తరగతివరకు తరగతుల్ని నిర్వహిస్తుందని ప్రిన్సిపాల్ నివేదిక తెలుపుకున్నది

పట్టణ ప్రముఖులు అనేకులు యీ ఉత్సవంతో పాల్గొన్నారు (ఎ-ఎన్-ఎస్)

అగ్ని ప్రమాదానికి ఆవుల బలి

పకానకోట, జూన్ 20

ఇక్కడకు తొమ్మిది మైళ్ళ దూరములోగల కోత్రిపేటపింగ్ గ్రామములో సంభవించిన ఘోరమైన అగ్ని ప్రమాదంలో 20 ఇండ్లు భస్మీపటలం కావటం, మూడు ఆవులు కాలిచనిపోవడం, రెండు ఆవులు తీవ్రంగా గాయపడటం జరిగింది సంభవించిన నష్టం 45 వేల రూపాయలు అంటుందని అంచనా వేయబడుతున్నది

ఈ అగ్నిప్రమాదం ఒక వంటకిటలో ప్రారంభమయినది 8 గంటల అనంతరం గ్రామస్తులు మంటలనదుపులో పెట్టారు [యు పి- ఐ]

దోపిడి దొంగల బీభత్సం

పట్టుకొనడానికి మాజీసైనికుల సహకారానికై అభ్యర్థన

గ్వాలియర్, జూన్ 20

మధ్యభారత్ ముఖ్యమంత్రి శ్రీ కాకాకలేల్కర్ మాజీసైనికుల సమావేశంలో ప్రసంగిస్తూ మధ్య భారత్ ఉత్తరజిల్లాలలో యిప్పుడు బీభత్సం చేస్తున్న దోపిడిదొంగల జట్టును పట్టుకొనడానికి మాజీ సైనికులు ప్రభుత్వంతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు

పునఃవివాహానికి కఠిన శిక్ష

నోటిమాటలో తీసుకొన్న విడాకులు చెల్లదని తీర్పు

మీరట్, జూన్ 20

తన ప్రథమభర్తనుండి నోటిమాట ద్వారా అనుమతిని పొంది 'పునఃవివాహం చేసుకొన్న శ్రీమతి బషీరాన్ అనే యువతికి ఐ పి సి 494 సెక్షన్ క్రింద మొదటిభర్త జీవించియుండగా మరో వివాహం చేసుకొన్న నేరానికి స్పెషల్ మెజిస్ట్రేట్ సుందర్‌లాల్ లైన్ 6 మాసాల కఠినశిక్షను రు 100 జరిమానాను విధించారు

నోటిమాటద్వారా మొదటి భర్తనుండి విడాకులు పొందటం నరికాదని ఈ విషయమై అమాయకత్వం నేరవరిశాన్ని కలిగించదని మొదటి వివాహం యింకనూ అమలులో ఉన్నదని చెప్పి 6 మాసాల కఠినశిక్ష రు 10 జరిమానా విధించారు

దక్షిణ భారతంపై నవతితల్లి ప్రేమ

కేంద్ర ఉపమంత్రి ఖండన

కుంభకోణం, జూన్ 20

రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎ వి అలగేశన్ దక్షిణ భారతానికి బాటు దేశంలోని వివిధ ప్రాంతం పట్ల నవతితల్లి ప్రేమ చూపుకున్నదనే ఆరోపణను ఖండించారు

ఏ విధమైన వ్యత్యాసాన్ని చూపక అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాధాన్యతను యివ్వడమే కేంద్ర ప్రభుత్వ ఆశయమని మంత్రిఅన్నారు కేంద్రప్రభుత్వం తమ అవసరాలన్నిటికీ అన్ని రాష్ట్రాలతో సంప్రతిస్తుంది

స్థానిక బార్ అసోసియేషన్‌సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ విధంగా తెలియజేశారు

ఢిల్లీ లోడీ కాలనీలో ఘోరహత్య

భర్తే భార్యాపిల్లల్ని హత్యచేసినట్లు అనుమానం

న్యూఢిల్లీ, జూన్ 20

శనివారం సాయంత్రం లోడీకాలనీలో ఒక యింటిలోని 35 ఎండ్ల స్త్రీ ఆమె 11 ఎండ్ల కుమారుడు, 18 మాసాల కుమార్తె అందరూ హత్యచేయబడినట్లున్నారు ఈ కుటుంబంలోని నాలుగోసభ్యురాలైన 7 ఎండ్ల బాలికకు మెడ, పొట్టలో కత్తిపోట్లు తగలగా ఆసుపత్రికి తీసుకొని వెళ్ళారు

ఈ కుటుంబ యజమాని అయిన 45 ఎండ్ల సుదన్ మోహన్‌లాల్ గుప్త ఈహత్యలకు కారణమని తెలుస్తున్నది ఆతడు యిప్పుడు కనపించడంలేదు హత్యచేయబడిన స్త్రీ యితని మూడవ భార్య ఆమె ఢిల్లీనుండి ముజాఫర్ నగర్ వెళ్ళి శుక్రవారంనాడే పిల్లలతో తిరిగివచ్చినది (హెచ్.టి)

గ్రామపరిశ్రమల అభివృద్ధి

ప్లానింగ్ కమిషన్‌చే రు. 200 కోట్ల కేటాయింపు

న్యూఢిల్లీ, జూన్ 20

ప్రధానినెహ్రూ రష్యాకు బయలుదేరుతూ కాంగ్రెసు ప్లానింగ్ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూద్వితీయపంచవర్షప్రణాళికలో గ్రామపరిశ్రమల అభివృద్ధికి రు 200 కోట్లను ఏర్పాటు చేసిందని అన్నారు

గ్రామపరిశ్రమలఅభివృద్ధికి రూపొందించే నూతన దృక్పథాన్ని ఆయనఅభినందించారు ఈ సమావేశ ఫలితాలు యిటీవలే ప్రకటించబడినవి

సంపత్తి దానం చేసినవారు

హయిద్రాబాద్, జూన్ 21

హైదరాబాద్ భూదానయజ్ఞసమితి జారీచేసిన జాబితా ప్రకారం యింతవరకు 152 పౌరులు సంపత్తి దానం చేశారు వారిలో దివరి వారిపేర్లు శ్రీయుతులు జి జగన్నోహనరెడ్డి అచ్యుతరెడ్డి, కె ఆర్ రామారావు ఎం ఎ ఘని నతూరి రంగయ్య జి కాలనాగయ్య, ఎం కాలరెడ్డి, మందర్ల నర్సయ్య, జి శంకరయ్య కాదపల్లి కిషన్‌రావు, గడ్డిశివయ్య, రామప్రసాద్, శోభనాద్రిశాస్త్రి అక్కినేపల్లి సీతారామారావు, మారుప్ప

ఆంధ్రలో భూదాన సత్యాగ్రహం

ప్రారంభం కావచ్చునని శ్రీ రామలింగారెడ్డి

కర్నూలు, జూన్ 20

భూదానఉద్యమంపై దేశదృష్టిని కేంద్రీకరించేటట్లు చేయడానికే సంకల్పించబడిన సత్యాగ్రహం ఆంధ్రదేశంలోని ప్రారంభం కావచ్చునే భయాన్ని కర్నూలు భూదాన యజ్ఞసమితి ఆర్గనైజర్ శ్రీ ఆర్ కె రామలింగారెడ్డి వెలిబుచ్చారు

సమితి ఆశించిన 5 కోట్ల ఎకరాల భూమి 1957 నాటికి సేకరించబడకుంటే ఒక సత్యాగ్రహం ప్రారంభమవుతుందని ఆచార్య వినోబాభావే తరచు వ్యక్తంచేస్తూ వచ్చారని శ్రీరెడ్డి అన్నారు

భూదాన ఉద్యమానికి భూమిదానముచేయడములో యితర రాష్ట్రాల కంటే ఆంధ్రరాష్ట్రం వెనుకబడి ఉన్నందున అట్టి సత్యాగ్రహం ఆంధ్రలోనే ప్రారంభం కావచ్చునేమో నని శ్రీ రెడ్డి అన్నారు

కృష్ణా, గుంటూరు, నెల్లూరు, ఉభయ గోదావరి జిల్లాలు సారవంతమైనవైనా, అక్కడి భూస్వాములు ఈవిషయములో చలించకేదేమ ఈవిధమైన జిల్లాలలో 50000 ఎకరాలు సేకరించబడవలసి ఉండగా యిప్పటికి 300 ఎకరాలు కూడ సేకరించ బడలేదు రాష్ట్రములోని యితర జిల్లాలలో 50,000 కు 22,000 ఎకరాలు సేకరించ బడినవి

ఆచార్య వినోబాభావే పర్యటనకు వచ్చేముందే అనుకొన్న మొత్తంభూమి సేకరించ బడేటట్లు ఈ ఐదుజిల్లాలలో భూదానోద్యమ ప్రచారం విస్తృతపరచబడునని శ్రీరెడ్డి అన్నారు భూదాన ఉద్యమంపై దేశంకడ కలిగించడానికి గాను వచ్చేమాసం యిక్కడ భూదాన యజ్ఞసమితి సభ జరుపబడునని, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఢేబర్ ఆహ్వానింపబడినారని ఆయనన్నారు

వాల్తేరులో మరో ఇంజనీరింగు కళాశాల

ఈసంవత్సరమే స్థాపించడానికి ఆంధ్రప్రభుత్వ నిర్ణయం

కర్నూలు, జూన్ 21

ఆంధ్రదేశం తివర్గం లేదు సమాజకమై 1955-56 విద్యాసంవత్సరంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వాల్తేరులో ఒక క్రొత్త ఇంజనీరింగు కళాశాలను తెరవడానికి ఆలోచించింది

ఈ విషయమై విశ్వ విద్యాలయం తగు ఆర్థిక సహాయంచేయాలని కూడ మంత్రివర్గం నిర్ణయించింది ఇప్పటికే కాకినాడ, అనంతపురంలో రెండు ఇంజనీరింగ్ కళాశాలలున్నవి

ముఖ్యమంత్రి శ్రీ బెజవాడగోపాలరెడ్డిగారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు మద్రాసులో విశ్రాంతి కైకొంటున్న ఉప ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు మినహా మిగిలిన మంత్రులందరూ హాజరయినారు

సీటో ఆర్థిక వేత్తల సమావేశం

అతి రహస్యంగా జరుగుచున్న వైనం

కరాచి, జూన్ 20

'సీటో' ఆర్థికనిపుణుల సమావేశం చాలరహస్యంగా నేడిక్కడ ప్రారంభమయినది ఆర్థికమంత్రి ప్రారంభోత్సవము కూడ పత్రికలకు విడుదలచేయబడలేదు,

ఈ సమావేశం యింతరహస్యంగా జరగడానికి ముఖ్యకారణం 'సీటో'లోని ఆసియాసభ్యులు ఆర్థికసహకారం విషయమై చాలవిభిన్నాభిప్రాయాలు కలిగిఉండుటయేనని ఒక సాయంత్రపు దిన పత్రిక పేర్కొన్నది

సీటో సభ్యత్వదేశాల ఆర్థిక నిపుణులసమావేశం మూడురోజులలో అరు సార్లు సమావేశమవుతుంది

పాకిస్తాన్ ఆర్థికమంత్రి చౌధురి మహమ్మద్ అలీ ప్రారంభోత్సవంచేశారు

పాకిస్తాన్, థాయిలాండు, ఫిలిప్పైన్స్ ఫ్రాన్సు, బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండు దేశాలు ఇందులో పాల్గొంటున్నవి

ఈ సమావేశపు నిర్ణయాలు జూలై 5 న బాంకాంగ్‌లో జరిగే సీటో మిలటరీ నిపుణులసమావేశం ఎదుటకు వస్తాయి

హాలీవుడ్ కోతితార జిప్సీ

మద్రాసు సినీమాలో నటించడానికి రాక

మద్రాసు, జూన్ 21

ప్రఖ్యాత హాలీవుడ్ చింపాంజీతార జిప్సీ బొంబాయినుండి విమానంలో నిన్న రాత్రికి వచ్చింది 'ఇన్సానియత్' చిత్రంలో నటించడానికి గాను జెమినీస్టూడియోవారు దీనిని బుక్ చేశారు అమెరికానుండి దీనిని విమానంలోనే యిక్కడికి తీసుకొని వచ్చారు దానితెంబడి శిక్షకుడు ఆర్ క్విన్నకూ ఉన్నాడు

ఈ కోతితారకు స్వాగతం చెప్పడానికి మద్రాసు విమానాశ్రయంలో పెద్ద జనసమూహం చేరింది ఈ కోతి పిల్లవానివలె నడచి కొందరితో కరచాలనం చేసింది తుంటి దుస్తులు, బూట్లు ధరించిన జిప్సీ తన చర్యలతో ప్రజలకు చేతుక కలిగించినది

నాలుగేండ్ల, ఆరుమాసాలవయస్సుగల ఈ ముద్ద చింపాంజీ కోతి తనజీవితంలోని ఎక్కువ భాగం హాలీవుడ్‌లో గడిపింది దీనిని 45 రోజుల వయస్సులోనే లీ తుకయర్ 5,000 డాలర్లకు కొని ఆధునిక మానవ బాలునివలె పెంచాడు ఇది శాకాహారి ఫలములు, వండిన కూరగాయలు తింటుంది. ఇది 12 చిత్రాలలో నటించినది 150 లక్షల అమెరికన్ పిల్లల్ని వినోదపరచడానికై ఇంచుమించు ప్రతిరోజూనా యిది చెలివిజన్ కార్యక్రమంలో పాల్గొంటుంది ఇది మద్రాసులో రెండుమాసాలపాటు ఉంటుంది జెమిని అతిథిగృహంలో దీనికి ప్రత్యేకమైన ఎయిర్‌కండిషన్డు గదిని ఏర్పాటు చేశారు

ఈ చింపాంజీ యింకకు మం దు బొంబాయికి రాగా అక్కడ ఫిల్ము తారలతో సహా చాలమంది స్వాగతం చెప్పారు మోహన మున్నగువారిని అది ముద్దుపెట్టుకొన్నది కూడ

మద్రాసు విమానాశ్రయంలో జెమినీ సంస్థ తరపున పార్థసారథిజిప్సీకి దండవేశారు

అమెరికాలో యిదిప్రతిదినం విమానంలో న్యూయార్క్, లాస్ ఎంజెల్స్ నగరాల మధ్య తిరుగుతుంటుంది ఎలా ఉండి జాతిక అక్షర ఫాలర్లు సంపాదిస్తుంది సంగీతముంటే దీనికి అపరిమితమైనఅభిమానం; పియానోవాయిస్తుంది

ముసలివారికి నవజీవనం

పాకిస్, జూన్ 20

ముదునలులు తమ యౌవనాన్ని తిరిగి పొందడానికి మాత్రమే కాక పెట్టబడిన "ప్లాయిహోల్మోను" వలన వార్ధక్యాన్ని ఉత్సాహవంతంగా గడిపేందుకు వద్ధతుల్ని జెరంటోలజిస్టులు (వార్ధక సమస్యలపై వైద్యనిపుణులు) రూపొందించారు

హార్మోనులు, విటమిన్లతోజరిగే మూతన చికిత్స అలసటను, చెమటను పోగొట్టి జీవితంపై ఆసక్తినికలిగించును ప్రొఫెసర్ డాక్టర్లు జె ఎ హామర్ట్, జె డెస్ట్రం కాల్మర్‌లో జరిగే వైద్య మహాసభలో ఈ విషయాలు వివరించారు

పోషకతత్త్వాల అభివృద్ధి బరువును, ఆకలిని హెచ్చించుననుకూడ కనుగొనబడింది ఈక్రొత్తచికిత్స వార్ధక్యాన్ని ఎల్లకాలం వాయిదా వేయలేదని మాత్రంవారు పేర్కొన్నారు.

శిశు సంక్షేమ కేంద్రం మార్పిడి

వైద్యశాఖ నుండి కార్పొరేషన్‌కు

హైదరాబాద్, జూన్ 19

ప్రస్తుతం సుల్తాన్‌బజారు ఆసుపత్రిలోగల శిశు సంక్షేమ కేంద్రం ఇసామియా బజారు లేక దబీర్‌పురాలోనికి త్వరలో మార్చబడునని తెలుస్తున్నది

ఈ కేంద్రాన్ని వైద్య ప్రజారోగ్యశాఖవారు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు మార్చివేశారు మిగిలిన శిశుసంక్షేమ కేంద్రాలుకూడ మార్చబడినవి

ఈ కేంద్రం కిరాణా భవనంలో ఉన్నంతకాలం ప్రభుత్వ వైద్యశాఖ నెలకు రు 150 యిస్తుంటుంది బి-ఎం-బి కు సమీపంలో కార్పొరేషన్ స్థలాన్ని కేటాయిస్తుంది ప్రభుత్వం భవన నిర్మాణానికి రు 10,000 మంజూరు చేస్తుంది మిగిలిన మొత్తాన్ని కార్పొరేషన్ భరిస్తుంది

ఇండియా పెట్టుబడితో ఇండియా నిర్వహణ
త్రింద ఇండియాలోనే తయారవుతున్నది

న్యాయస్థానము తా॥ జగిత్యాల జిల్లా కరీంనగర్.

నముఖము - శ్రీ టి పురుషోత్తంరెడ్డి బి ఏ ఎల్ ఎల్ బి
మునిసిఫ్ మెజిస్ట్రేట్ తా॥ జగిత్యాల జిల్లా కరీంనగర్

వాజ్యము నెం॥ 103/1 1954,55
వాది - మహ్మద్ అబ్దుల్‌కరీం
జవాబు

ప్రతివాది - మందన్‌లాల్ తండ్రిపేరు .. కులం . వయస్సు 50 సం॥ లు వృత్తి ఆబుకారి గుత్తెదారు సా॥ ఈదిబజార్, హైదరాబాద్-(దక్కన్) తదితరులు

పైవాది మీమీద రూ॥ 793/2/- కొరకు చావ న్యాయస్థానములో చేసినాడు కాని నీవు ప్రతివాది నెం॥ (1) విలాసముపై ఎన్నోసార్లు నోటీసులు జారీచేయనైనది కాని నీవు ఎప్పుడు నోటీసుపత్రికారము తామీలుచేయలేదు ప్రతివాది కోరికపై ఈ ప్రకటనద్వారా నీకు తెలియజేయుట ఏమనగా!

పై వాజ్యములో విచారణకొరకు తేది 30 6 1955 ఉదయం 10-30 గంటలకు నియమించబడినది కావున నీవు పైతేదిన న్యాయముగా లేక ప్లీడర్ ద్వారా న్యాయస్థానములో హాజరుఅయ్యి ప్రత్యుత్తరము ఇవ్వగలరు. పైతేదిన హాజరుకానిచో ఏలాంటి వుజరు వినబడదు

నా దస్తూరితోను, కోర్టుసీలుతోను తేది 16-6-1955 న జారి చేయనైనది

బైఆర్‌డరు
శ్రీ భూమయ్య,
సిరిస్తెదారు మునిసిఫ్‌కోర్టు తా॥ జగిత్యాల

న్యాయస్థానము తా॥ జగిత్యాల

నముఖము శ్రీ టి పురుషోత్తంరెడ్డి బి ఏ ఎల్ ఎల్ బి
మునిసిఫ్ మెజిస్ట్రేట్ తా॥ జగిత్యాల జిల్లా కరీంనగర్

వాజ్యము నెం॥ 134/1 1954,55
వాది - ఇక్‌లోటి రాజయ్య
జవాబు

1 ప్రతివాది - ఇక్‌లోటి నర్సు భర్త పేరు రాజయ్య కులం గొల్ల వయస్సు 20 సం॥ లు వృత్తి కూలి సాకిన ఆర్నకూర్ ప్రస్తుతము పూపులపల్లి తా॥ ఆర్‌మూరు
2 దానరి గంగమ్మ తండ్రిపేరు . కు॥ గొల్ల వ॥ 50 సం॥ లు వృత్తి స్వంతము సాకిన దానన్నప్యాట తా॥ ఆర్‌మూరు
3 దానరి గంగు భర్త పేరు రంగయ్య కు॥ గొల్ల వ॥ 45 సం॥ లు వృత్తి స్వంతము సా॥ దానన్నప్యాట
4 ఎడ్లనడిపి గంగారాం తండ్రిపేరు . కు॥ గొల్ల వ॥ 35 సం॥ లు వృత్తి స్వంతము సా॥ దానన్నప్యాట
5 వడ్రంగి రాజన్న కు॥ లింబన్న కు॥ గొల్ల వ॥ 30 సం॥ లు వృత్తి స్వంతము సా॥ పూపులపల్లి తా॥ ఆర్‌మూర్
6 బోజెపల్లి కు॥ కు॥ గొల్ల వ॥ X సం॥ లు వృత్తి స్వంతము సా॥ పూపులపల్లి తా॥ ఆర్‌మూర్

పైవాది మీమీద భర్త హత్యఅభియోగము దావ న్యాయస్థానములో చేసినాడు కాని మీ విలాసు మీద ఎన్నోసార్లు నోటీసు జారీచేయనైనది కాని మీరు నోటీసు ఎప్పుడు తామీలు చేయలేదు ప్రతివాది కోరికపై ఈ ప్రకటన ద్వారా మీకు తెలుపుటయేనగా! పైరాజ్యములో విచారణ కొరకు 30 6 1956 ఉదయం 10-30 గంటల సమయమునకు నియమించబడినది కనుక మీరు పై తేదిన న్యాయముగా లేక ప్లీడర్ ద్వారా న్యాయస్థానములో హాజరుఅయ్యి ప్రత్యుత్తరము ఇవ్వగలరు పైతేదిన హాజరుకానిచో ఏలాంటి వుజరు వినబడదు

నా దస్తూరితోను, కోర్టుసీలుతోను 1955 సం॥ జూన్ 16 తేదిన జారిచేయనైనది

బైఆర్‌డరు
శ్రీ భూమయ్య,
సిరిస్తెదారు మునిసిఫ్‌కోర్టు తా॥ జగిత్యాల

నేటిరాత్రి నేటిరాత్రి

ధైర్యసాహసములతో నిండిన అద్భుత గాథ,
భగవాన్ ఆర్ట్ ప్రొడక్షన్స్ కానుక.
'ప్యార - దుష్మన్'
తా॥ నాదిర, జైరాజ్, కుమ్‌కుమ్, సులోచన, భగవాన్.
నిర్మాత దర్శకుడు భగవాన్ సంగీతము నిస్సార్
రాయల్ ప్యారమౌంట్
హయిద్రాబాద్. సికింద్రాబాద్.
కృష్ణా హయిద్రాబాద్
ఫిలిమ్ హౌరిలీజ్.

ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
చక్కెరను అమ్ముటకు ఏజన్సీలు

హైదరాబాదు, సికింద్రాబాదు పట్టణములలో వివిధ కేంద్రములయందును, మరియు జిల్లాలలో అన్ని ముఖ్యప్రదేశములయందును మామూలు నియమములు నియామకముల ప్రకారము 1-7-1955 తేది నుండి 30-9-1955 తేది వరకు ఏజన్సీకమిషన్ పద్ధతిమీద చక్కెరను అమ్మిటకుగాను దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తుదారులు ఏ ప్రదేశమునకు ఏజన్సీ కావలసినది నెలకు వారు కనీసము ఎంతచక్కెరను అమ్మకముచేయునది స్పష్టముగా తెలుపవలెను

ప్రస్తుతము ఏజంట్లుగాఉండి మాకు తృప్తికరముగా పనిచేసినవారికి ప్రాముఖ్యత యివ్వబడును. దరఖాస్తులు 24-6-1955 తేది మధ్యాహ్నము 12 గంటలకు మాకు అందచేయవలెను.

ఎజన్సి నియామకములు

మా కార్యాలయము నుండి కార్యాలయము పని చేయు వేళలయందు పొందగలరు.

సేల్సు డిపార్టుమెంటు.

ఆబిడ్ రోడ్,
హైదరాబాదు-(ద)



ఆఫ్‌ఘాన్ స్నో
యూరప్ ప్రపంచములో ప్రఖ్యాతమైన
సౌందర్య క్రీమ్

రేడియో

హైదరాబాదు

411.0 మీటర్లు (730 కి.హెర్జ్)

గురువారం, జూన్ 23

ఉ॥ 6.50*సుప్రభాత్ (భ), 6-55 కార్యక్రమ సమీక్ష 7-00 తె వా, 7-15 శారదా శాస్త్రి అయ్యంగార్ వీణ 7-45 మహమ్మద్ వజీర్ ఘజల్ 8-00 ఆం వా, 8-15 హిం వా, 8-30 ఎ- ఎస్ గోస్వామి ఖయాల్ 9.00*ప్రసార సమాప్తి.

మ॥ 12.30 *రాగ్ సంగీత్ (భ), 12-50 మ వా, 1-00 శ్రీ సంసార్ 2.45 వయోలిన్ (భ), 1.50 తె వా 1-00 *వ్రసార సమాప్తి-

సా॥ 5-30 *ఎ ఎస్ గోస్వామి ఖయాల్ 6-00 సాహిత్య కార్యక్రమము హిందీ (ఉర్దూ) 6-30 వేణువు (భ), 6-40 స్థానిక ప్రకటనలు 6.45 గ్రామసీమ పిల్లలకొరకు 7-00 తె వా, 7-15 గ్రామసీమ సమాహారము డాక్టర్ ప్రసంగము 7-45 క వా, 8.00 అర్థసాంఘిక వ్యవస్థ న్యాయము లలో ప్రసంగము (రుద్రాసుబంధి రిలే) 8-15 మహ్మద్ వజీర్ ఘజల్ 8-30 ప్రసార్ గీత్ (ఎ భ), 9.00 ఆం వా, 9.15 ఉ వా, 9.30 శారదా శాస్త్రి అయ్యంగార్ వీ॥ 11-00 రాగవిహారం వివిధరాగరీతులు 10-30 *ప్రసార సమాప్తి

కాంగ్రెసు మహిళా విభాగపు సమావేశం

విజయవాడ, జూన్ 21

అఖిల భారత కాంగ్రెసుకమిటీ మహిళా విభాగపు కన్వీనర్ శ్రీమతి శుభ్రమెహతా జూన్ 25, 26 తేదీలలో ఆంధ్రరాష్ట్రంలో పర్యటిస్తారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకమిటీ (మహిళావిభాగ) కన్వీనర్ శ్రీమతి అన్నపూర్ణాదేవి, ఎం ఎల్ ఎ ఆంధ్రలోని జిల్లా అర్గనైజర్ల సమావేశాన్ని జూన్ 25 వ తేదీన విజయవాడలో ఏర్పాటు చేస్తున్నది

గుంటూరు సబ్‌కోర్టులో
G S No 99/54
కుర్రా వెంకట నారాయణ
వగైరాలు
యెదిరి,

నోరి వెంకట్రామ దీక్షితులు
వగైరాలు
8 వ వాది బొన్నలగడ్డ
మాణిక్యమ్మకు

వట్టిచెరుకూరులో వున్న చెరువుకుస్కీము ప్రైము చేగు వలసినదిగా పై దావా వేసి వున్నది. అది మీకు నోటీసు నిమిత్తం 26-6-55 నాటికి వాయిదాఅయివున్నది. మీరు రానియెడల దావా ఎక్సుపార్టి అగును.

అద్దెపల్లి రామచంద్రయ్య
వాదిపక్షపు అడ్వకేటు
గుంటూరు, బ్రాడిపేట 4 వ లైను

గ్రామ వార్తలు

ధ్వజ ప్రతిష్ఠలు

మధిర, జూన్ 16

మధిర తాలూకా అక్కూరు గానుముండు శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయమందు శ్రీఉమ్మేశ్వర, నందీశ్వర, పార్వతీపరమేశ్వరుల ప్రతిష్ఠలు జరియు యీస్వామివార్ల ధ్వజప్రతిష్ఠము మధిరవాస్తవ్యులైన స్వర్గీయ నాళ్ళజోగయ్య గుప్తగారి ధర్మపత్నియగు పుల్లమ్మ గారిచే ధనసహాయముతో 3-5-55 తేదీన బ్రహ్మాండముగాజరుపబడెను బీదలకు అన్నదానము కూడా నిరిపిగా చేయబడినది

లడ్డూ పంచెయు

నోముల జూన్ 16

ఇబ్రాహీం పట్టణ తాలూకా నోముల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పక్షమున జరిపిన లడ్డూ పంచెయులో శ్రీ దండమల్లయ్య ముప్పది లడ్డూలు నమలది ఐదు నిమిషములలో ఇక్కడి ఉపాధ్యాయుల సమక్షమున భుజించి ఎత్రాకకు గురికాకుండ పంచెయు గెలచినారు

బచ్చన్నపేట ఉన్నత పాఠశాల

బచ్చన్నపేట, జూన్ 16

నిన్న ఉదయం 10 గంటలవరకు జనగాము తాలూకా బచ్చన్నపేట గ్రామ ఉన్నత పాఠశాల సమితిపక్షమున ప్రభుత్వ సహాయముచే మాశనముగా కట్టబడిన పాఠశాలకు ప్రభుత్వరోడ్డు మధ్య(2) పర్లాంగుల రోడ్డువేయుటకు ఉపాధ్యాయులు, విద్యార్థులు పూనుకొని పని ప్రారంభించినారు ఈ కార్యక్రమమున జనగాము తహసీల్దారుగారు పాఠశాల సమితి అధ్యక్షుడు కార్యదర్శి కార్యకర్తలువారు పాల్గొని శ్రమదానము చేసినారు ఈపని పూర్తి అగువరకు ప్రతిదినము 2 గంటలు పనిచేయుటకు పూనుకొనినారు

పాలకుర్తి నగరం తాలూకా కాంగ్రెసు యెన్నికలు

పాలకుర్తి నగరం, జూన్ 16

జూన్ 12వ తేదీనుండి ఈ తాలూకాలో జరుగుతున్న గ్రామ కాంగ్రెసు కమిటీ ఎన్నికల కార్యక్రమంలో ప్రభుత్వోద్యోగుల జీతములు మరియు స్థానిక ఉద్యోగులలో కొందరు ముఖ్యమంత్రుల తమ్ములైన శ్రీ వెంకటేశ్వర రావుగారి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెసు కమిటీ ఎన్నికలలో జోక్యం కల్గించుకొనుచు, తాలూకా ఎన్నికాధికారిచే కార్యక్రమంలో అటంకములను కల్పించుచూ అహోరాత్రిభ్రమిసుచున్నారు

ఇందుకు నిదర్శనం సోషల్ సర్వీస్ ఆఫీసర్ ఉమాపతి రావు గారి జీప్ (హెచ్ టి యు 68) నెంబరు గలది తిరుగుచున్నది

శ్రీ రంగారావు (హైస్కూల్ టీచరు, మొగిలిగిద్ద మిడిల్ స్కూల్) గారుతదితర బృందముతో ప్రత్యక్ష ప్రచారం గ్రామ కాంగ్రెసు కమిటీ ఎన్నికలలో చేయుచున్నారు కార్లలో తిరుగుచున్నారు ప్రభుత్వోద్యోగులకిది చట్ట విరుద్ధము కాదా? (మా ఎ)

జూన్ 24 వ తేదీ శుక్రవారము

సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.

మోషన్ పిక్చర్సు చరిత్రలో నూతన రికార్డుచేసిన చిత్రం

గ్యాన్‌ముఖర్జి వారి

'సర్దార్'

(ది గ్యాంగ్ లీడర్)

తా॥ బినారాయ్, అశోక్‌కుమార్, నిగార్, జగదీష్‌సేఠి, తివారి, మిస్సా, మురాద్

నిర్మాత, దర్శకుడు గ్యాన్‌ముఖర్జి.

ఒకే పర్యాయము

ప్యాలెస్ కమల్

హయిద్రాబాదు.

కర్నాటక ఫిలిమ్స్ లిమిటెడ్ రిలీజ్

Edited, Printed and Published by N Narotham Reddy M A at the Golconda Press for Golconda Publications Ltd Hyderabad.

గోవా విమోచనోద్యమ ప్రగతి

కాంగ్రెసు వాదులు ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని శ్రీమన్నారాయణ

న్యూఢిల్లీ, జూన్ 20

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీమన్నారాయణ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలకు ఒకసర్క్యులర్‌ను జారీ చేస్తూ కాంగ్రెసు మరియు భారత ప్రభుత్వ వైఖరిని ప్రజలకు తెలియజేస్తూ గోవా విమోచనోద్యమంలో కాంగ్రెసు సంఘం చాలశ్రద్ధను గైకొనాలని పేర్కొన్నారు-

గోవా ప్రజల న్యాయబద్ధమైన వాంఛలకు సానుభూతి తెలిపి పోర్చుగీసు ప్రభుత్వ రాక్షస వైఖరిని ఖండించాలనికూడ అయిన కాంగ్రెసు కమిటీలను కోరారు-

కాంగ్రెసు వాదులు కాంగ్రెసు మరియు భారతప్రభుత్వ మూలసిద్ధాంతాలకు విరుద్ధం కానివిధంగా యితర పార్టీలతోకలసి కార్యక్రమాలు ఎర్పాటు చేసుకొనవచ్చును గోవా సత్యాగ్రహంలో పాల్గొనడానికి అనుజ్ఞ ఇవ్వవల్సిందిగా అనేకమంది కాంగ్రెసు వాదులు వ్రాసే లేఖలు, టెలిగ్రాంల దృష్ట్యా ఈ సర్క్యులర్ జారీ చేయబడింది

ధేబర్ ప్రకటన

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీయు ఎన్- ధేబర్ శివపురిలో ప్రసంగిస్తూ గోవా ఇండియా అంతర్భాగమేనని, అది అహింస అనేటటువంటి ఆయుధంతో విముక్తం చేయబడుతుందని అన్నారు

భారత ప్రభుత్వం తీసుకున్నదు పూర్తిగా పరిశీలించినదని, భారతీయులు విముక్తి ఉద్యమంలో గోవన్లకు సహకరించాలని ఆయనన్నారు

సత్యాగ్రహులకు దెబ్బలు

బెల్గాం, జూన్ 20 శనివారం గోవాలో ప్రవేశించిన సత్యాగ్రహ దళాల వాలంటీర్లను పోర్చుగీసు పోలీసులు కొంగా కొట్టారని యిక్కడి తెలుస్తున్నది

హిందూ మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ వి-డి- దేశ్‌పాండే, ఎం-పి- పైంగన్నవద్ద అరెస్టయి ఎక్కడికో కొంపోబడినట్లు తెలుస్తున్నది- పోలీసులు సత్యాగ్రహుల్ని చెదరగొట్టడానికి కాల్పులుకూడ సాగించారు- బ్రిగేడియర్ సోషలిస్టుపార్టీ నాయకుడైన మధ్యప్రదేశ్ శాసన సభ్యుడు శ్రీ ప్రేమనాథ్ వాస్నిక్ నాయకత్వాన వెళ్ళిన జట్టు కూడ దేశ్‌పాండే నాయకత్వాన వెళ్ళిన జట్టువలెనే ఎక్కువగా దెబ్బలు తిన్నది

12 వాలంటీర్లకు గాయాలు

సావంతవాడీ, జూన్ 20 శ్రీ ప్రేమనాథ్ వాస్నిక్ మరి11గురు సత్యాగ్రహుల్ని గాయాలకు చికిత్సచేసి నిమిత్తం నేడు సావంతవాడికి తీసుకొని వచ్చారు

పేన డోడమార్గు వద్ద విడువబడినారు వీరిని పోర్చుగీసు అధికారులు తీవ్రంగా కొట్టినారని తెలుస్తున్నది-

ప్రజాపరిషత్తు జమ్ము మరియు కాశ్మీర్ కార్యవర్గం, హిందూ మహాసభ సభ్యులు తదితరులు చాలమంది సత్యాగ్రహం చేయడానికి జట్టుల్ని తయారుచేస్తున్నారు.

రైలురవాణా, కోస్తానౌకారవాణాల మధ్య సమన్వయం

న్యూఢిల్లీ, జూన్ 18

రైలు రవాణా, కోస్తా నౌకారవాణాలమధ్య సమన్వయాన్ని సాధించి నౌకా రవాణాను తద్వారా కూడగా అభివృద్ధిచేసే మార్గాలు సూచించగలందులకై, భారతప్రభుత్వం శ్రీ ఎన్ ఎస్ లోకూర్ అధ్యక్షులుగా అయిదుగురు సభ్యులతోకూడిన కమిటీనొకదానిని నియమించింది ఈకమిటీవారు నౌకారవాణారేట్లను, నౌకావ్యాపారరీతులను కూలంకషంగా పరిశీలించి నౌకా వ్యాపారాభివృద్ధికి తగు సూచనలు చేస్తారు కాబట్టి, నౌకారవాణాలకు వ్యాపారాన్ని కేటాయిస్తూ పుండడానికి స్థిరమైన వ్యవస్థను దేశవ్యాప్తంగా ఎర్పాటుచేయాలా అనే విషయమై కూడా యీకమిటీవారు విచారణజరుపుతారు

సిమెంటు పరిశ్రమ వేతనాల బోర్డు

కర్నూలు, జూన్ 18

ఆంధ్రరాష్ట్రంలోని సిమెంటు పరిశ్రమకు ఫ్యాక్టరీలమీప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి రామమూర్తి అధ్యక్షతలో ఆంధ్ర ప్రభుత్వము ఐదుగురు సభ్యులతో వేతనాల బోర్డుమ్మర్పాటుచేసింది

మంచాల గ్రంథాలయ ప్రారంభోత్సవం

గ్రంథాలకంటె చదువరుల సంఖ్య పెరగవలెనని మంత్రి చెన్నారెడ్డిగారి అభిభాషణ

మంచాల, జూన్ 16

హయిద్రాబాద్ జిల్లా ఇబ్రాహీంపట్నం తాలూకా మంచాల గ్రామములో శ్రీకృష్ణాంధ్ర భాషానిలయము కు వ్యవసాయశాఖామంత్రి డా॥ చెన్నారెడ్డిగారు నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఈసభకు శ్రీ బేదాలతిరుమలరామానుజస్వామిగారు అధ్యక్షత వహించిన శ్రీ యన్ నారాయణరెడ్డి తాత్కాలిక గ్రంథాలయ కార్యదర్శి డా॥ చెన్నారెడ్డి, శ్రీకపిల కాశీపతి శ్రీ రామానుస్వామి శ్రీ వరకాంతం గోపాలరెడ్డి శ్రీ యన్ శేషాచార్యులుగారలను పరిచయము చేసి నిబేదికను చదివిరి

ఆధ్యక్షవర్గం ఘనాధ్యక్షులు శ్రీ తిరుమల శేషాచార్యులు స్వాగత వక్తృత్వము చదివిరి అతరువాత డా॥ చెన్నారెడ్డిగారు తమ ప్రారంభోపన్యాసములో మంచాల గ్రామీణులు కృషిని ప్రశంసించిరి ఎర్పడుటకైనను గ్రంథాలయములు మామూలుగా ఎవ్వరైనా ఇళ్ళలోనో ప్రారంభించి క్రమక్రమముగా ధనము ప్రోగుచేసుకొనినతరువాత సేగాని భవనసర్మాణము జరుగదు కాని ఇక్కడ భవనసర్మాణము ముందే జరిగినది క్రమక్రమముగా గ్రంథములసంఖ్యను పెంచవలెను; అంతకంటే ముఖ్యము చదువరుల సంఖ్య పెరుగవలెను అతరువాత వారు ప్రోగుచేసిన గ్రంథసముదాయము చాల పరిశీలనీయమైనదని కొనియాడిరి తరువాత మాన్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ శ్రీ కపిల కాశీపతిగారు గ్రంథాలయ ప్రాశస్త్యమును తెలిపి ప్రసంగించిరి అతరువాత శ్రీ వరకాంతం గోపాలరెడ్డిగారు శ్రీ శేషాచార్యులు (సహాయ విద్యాధికారి) శ్రీ అబిద్ హుసేన్ డిప్యూటీ కలెక్టరు) ఉపన్యసించిరి

చివరకు శ్రీ తిరుమల శేషాచార్యులు గ్రంథాలయ భూదాత చీటిమళ్ళ శంకరయ్యగారిని గ్రంథాలయ భవన నిర్మాత కుంచకుర్తి శంకరయ్య గారిని పుష్పమాలాలంకృతులచేసి గౌరవించి ఆహూతులైన అతిథులందరకు తరువాత కృతజ్ఞతాభివందనము లర్పించిరి

అదేరాత్రి గ్రంథాలయ సహాయార్థము ఆదర్శ నాట్య కళాపరిషత్తువారిచే 'కురుక్షేత్రము' నాటకము ప్రదర్శింపబడెను-

---

ద్వితీయ ప్రణాళికలోని తొలివత్సర ప్రణాళికలు

సూచించవలసిందిగా రాష్ట్రాలకు ప్లానింగ్ కమీషన్ ఉత్తర్వు

న్యూఢిల్లీ, జూన్ 20

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని ప్రథమసంవత్సరం 1953-57 లో అమలుజరిపే ప్రణాళికల్ని ప్రత్యేకంగా సూచించవలసిందిగా ప్లానింగ్ కమీషన్ రాష్ట్రప్రభుత్వాలకు ఉత్తర్వు చేసింది. ఆ ప్రణాళికల ఆర్థిక తనఖర వివరాలు కూడ తెలుపవలసిందిగా కోరబడింది

త్వరితంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనికై అవసరమైన ఏర్పాట్లు చేయవలసియున్నది యిది అవసరమని చెప్పబడుతున్నది

రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులతో జరిగే చర్చలు జూలైలో ప్రారంభమవుతాయి ఈ లోగానే సమగ్రమైన వివరాలుపంపించాలని కోరబడింది.

జూలై 11 నుండి అక్టోబరు 7వరకు రాష్ట్రప్రతినిధులు, ప్లానింగ్ కమీషన్‌సమన్వయ జరిగే చర్చలలో 1955 56 లో అమలుజరిపే ప్రణాళికల వివరాలు పేర్కొనవలసిందిగా రాష్ట్రప్రభుత్వాలు కోరబడుతాయి

తోపులబట్టి బస్తీ కాంగ్రెస్ కమిటీ ఎన్నికలు

హయిద్రాబాదు, జూన్ 19

నేడు 10 గంటలకు తోపులబట్టి బస్తీ కాంగ్రెసు ఎన్నికలు తోపులబట్టి అర్యసమాజ మందిరములో ఎర్రం సత్యనారాయణగారి పర్యవేక్షణలో జరిగెను అధ్యక్షులుగా రాజిరెడ్డిగారు కార్యదర్శిగా రాధాకిషన్‌గారు ఎన్నిక అయినారు

(స్వ వి)

అడ్వాన్సుపన్ను చెల్లింపు

ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 18

ప్రభుత్వ ప్రకటన ఒకటి ఈ విషయం పేర్కొంటున్నది

ఇప్పటివరకూ ఆదాయపు పన్ను చెల్లించని వ్యక్తులందరూ 1922వ సంవత్సరపు ఆదాయపుపన్ను శాసనంలోని సెక్షను 18-ఎ (3)లోని నిబంధనలను పరిశీలించుకోవాలి. అట్టి వ్యక్తులు ప్రతి ఆర్థిక సంవత్సరంలోను మార్చి 15వ తేదీలోగా తాము వ్యాపారము చేస్తున్నలేక వృత్తిని నిర్వహిస్తున్న ప్రాంతంలోని ఇన్‌కంటాక్సు ఆఫీసరుకుగాని లేక తాము నివసిస్తున్న ప్రాంతంలోని ఇన్‌కంటాక్సు ఆఫీసరుకిగాని జీతం, సెక్యూరిటీలమీద లాభాలమీద వడ్డీలమీద, మినహాగా తన ఆదాయంపై అడ్వాన్సుపన్ను మొత్తం తెలియపరచాలి అయితే గత సంవత్సరం తన ఆదాయం 1955 51 వ సంవత్సరం పుడింపులప్రకారంకంటే అయితే 2,500 రూపాయలకు, విడి వ్యక్తులు ఉమ్మడిగా కొంతమంది వ్యక్తులతోకూడిన సంఘం అయితే 6,700 హిందూ అవిభక్త కుటుంబమైతే(కాగస్తులు యిద్దరు లేక నలుగురు తక్కువ కాకుండావుంటే) 10,000 రూపాయలు లేక 15,100 రూపాయలు చెల్లించాలి.

అడ్వాన్సు ఆదాయపుపన్నుసూపర్ టాక్సు ఆ ఆర్థిక సంవత్సరంలో అమలులోవున్న రేట్ల ప్రకారం మూడేసి నెలల కొకసారి అంటే జూన్ 15, సెప్టెంబరు 15, డిసెంబరు 15, మార్చి 15వ చెల్లించాలి లేక అంచనాలు దాఖలుచేసే సమయానికి దాటిపోని పై తేదీలలో చెల్లించాలి

1955 ఏప్రిల్ 1వ తేదీకి పూర్వం పన్ను చెల్లించే వారికి పోలీసు మాజీకి 2 వంతులువడ్డీ పన్నుచెల్లించిన తేదీనుంచి పుడింపు జరిగేతేదీవరకు ఇచ్చేది 18 ఎ సెక్షన్ క్రింద అనసరంగా చెల్లించిన అడ్వాన్సుపన్నుమీద యీ వడ్డీ యివ్వబడదు అవడ్డీలేదు అయితే 1955 ఏప్రిల్ 1వ తేదీ తర్వాత చెల్లించిన అడ్వాన్సు పన్నులమీద నూటికి 4 వంతులకు పెంచబడింది. అవసరాలు అందచేయకపోయినా, లేక తప్పుడు లెక్కలు ఇచ్చినా, నూటికి 4వంతులు వడ్డీ చెల్లించవలసుగాక అధికచబడే పెనాల్టీకూడ చెల్లించాలి

కళాశాలలలో గుజరాతీ మీడియం

ఈ యేటినుండి ప్రారంభం

అహ్మదాబాద్, జూన్ 20

నేడు పేనని పెరవుల అనంతరం గుజరాత్ మరియు సౌరాష్ట్రలోని గుజరాత్ విశ్వవిద్యాలయ కామర్సు, సైన్సు మరియు ఆర్టు కళాశాలలు తెరవబడటంతో గుజరాతీ భాష ప్రథమ సంవత్సరం బోధనభాషగా ప్రవేశపెట్టబడింది

గుజరాత్ విశ్వ విద్యాలయ సెనేటు లోగడనే మీడియంగా గుజరాతీని నిర్ణయించినది పరీక్షలుకూడ గుజరాతీయే వాడబడుతుంది

1950నుండి కళాశాలవిద్యలో ఇంగ్లీషుకు తావివ్వవిద్యాలయం పూర్తిగా స్వస్తి చెబుతుంది,

---

హైద్రాబాద్ నగరవిద్యార్థి సంఘం

హైద్రాబాద్, జూన్ 20

హైద్రాబాద్ నగర విద్యార్థిసంఘ కార్యవర్గం జూన్ 23వ తేదీసాయంత్రం 4-30 గంటలకు త్రూప్‌బజారులోని సంఘ కార్యాలయంవద్ద సమావేశమై ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షా ఫలితాలను పరిశీలించి వివిధ కళాశాలలలోనికి ప్రవేశాన్ని గురించి చర్చిస్తారు

వాణిజ్యవ్యాపారాలు

గుబ్బాబుచ్చయ్యగారి పొగాకేతరం కమీషన్ ఏజంటీ

(కల్దారులేట్సు)

హయిద్రాబాద్ 21-6-1955

120 రేట్ల వల్లా ఒక్కంటికి

పసుపు	175-0 200-0-0
పెసర్లు	27 8 0 28 0 0
దొడ్డుబియ్యం	32-0-0 34 8 0
సెనగలు	33 8-0 36 12-0
సాంబార్లు	42 0-0 46-0 0
తూకలు	20-0-0 24 0 0
గొట్టెబియ్యం	28-8-0 29-0-0
కందులు పెద్దవి	29-10-0 31-3-0
కందులు చిన్నవి	27-0-0 27-8 0
మినుములు	36-0 0 41-8 0
లంకలు	21-0-0 22 0 0
పెసరలు	24-11-0 25 0 0
ఉలవలు	18-8-0 19 0-0
బెల్లం	25 0-0 30-0 0
తెల్లజొన్నలు	21-8-0 24 0-0
మిరపకాయలు	100-0-0 120 0-0
ఉల్లిగడ్డకొత్తది	11 8 0 13-0 0
చింతపండు	32-0-0 35 0 0
కుసుములు	27-0 0 28-0 0
తెల్లనువ్వులు	50-0-0 65-0-0
ఇలాతిపలు పుచిక్కటి (నం॥ 18)	35-0 0
బోధనకక్కటి (నం॥ 18)	67 8 0
ఆముదాలు	28-0 0
పెద్దకందిపప్పు	41-0-0 42-0-0
చిన్నకందిపప్పు	36-8 0 37-8-0
శనగపప్పు	33 0-0
పెసరపప్పు	37-0-0
మినుపపప్పు	57-0-0 60-0-0
లంకపిండి	30-0-0

16 రేట్ల పుణుము

ధనియాలు	8-0 0 9 12-0
జీలకర్ర	3-8-0 3-0-0

12 రేట్ల పుణుము

అల్లం	8 0-0 9 8 0
దొల్లిగడ్డ	2 8-0 3 8 0
పసుర్కొమ్ము	9-14 0

40 రేట్ల పుణుము

పెసర్లు	85 0-0 100-0 0

ఈ ప్రకారము ఈ రోజు అంగడి ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును కొప్పించుకోవచ్చును

సవరణ.

16-6-1955 నాటి గోలకొండపత్రిక వాలుగవ పేజి 7&8, కాలములలోని హైకోర్టు ఆఫ్ జూడికేచర్ బాంబె దావా నెం 802 ఆఫ్ 1952 గల ప్రకటనయందు ఆఖరున ప్రతివాదులపేరు, విలాసము, పొరపాటున ప్రచురించబడెను దానిని ఇప్పుడు తెలుపుచున్నాము

పై పేరుగల వాదులు (నగిందాస్ కరంచంద్ & తదితరులు) యూనిఫ్ బిల్డింగ్ 3 వ అంతస్తు మహాత్మాగాంధి రోడ్ ఫోర్ట్ బొంబాయి

1955 సం॥ ఏప్రిల్ 13 వ తేది

(సం) కె. కె. దస్తూర్

కమీషనర్ హైకోర్టు బొంబాయి.

అని దానికి చేర్చనైనది మా పాఠకులు ఈ విషయము గ్రహించగలరు.

కావలెను

మా పత్రికకు వార్తలు పంపుటకు ఈ క్రింది జిల్లాల ప్రధాన స్థలములలో విలేఖరులు కావలెను. నియమములకు వెంటనే వ్రాయవలెను.

(1) హైద్రాబాదు జిల్లా
(2) కరీంనగరు ,,
(3) ఆదిలాబాదు ,,
(4) మెదకు ,,
(5) నిజామాబాదు ,,
(6) మహబూబునగరు ,,

మేనేజరు,
గోలకొండ పత్రిక.

ఝున్‌ఝున్‌వాలా వారి

'పరిచయ్'

తా॥ అభి ప్రణితి, సజ్జా, శశికల

త్వరలో తెరువబడును.

అజంతా టాకీస్

క్లాక్‌టవర్ దగ్గర, సికింద్రాబాదు

విడుదల తేదికై నిరీక్షించుడు.

Screen సిల్వర్ స్క్రీన్ రిలీజ్.

నేటి రాత్రి 2 వ వారం నేటి రాత్రి

రూప్‌కమల్ చిత్రావారి "అధికార్"

తారాగణం - ఉషాకిరణ్, కిషోర్‌కుమార్, రాధాకృష్ణ, యశోధరఖట్టు.

దర్శకత్వము మోహన్‌సైగల్. సంగీతము అవినాశ్‌వ్యాస్.

లిబరి - హైద్రాబాదు.

Truplx హాన్‌స పిక్చర్ రిలీజ్, సికింద్రాబాద్.

నేటి రాత్రి 6 వ సంయుక్త వారము నేటి రాత్రి

గోకుల్ పిక్చర్స్ వారి

'పదివేగరిగజులు'

తా॥ అంజలి, జమున, ఛాయాదేవి, ఇందిరాచార్య, అమర్‌నాథ్, కుటుంబరావు

సాగర్	ప్యార డైజెస్	చౌదరి	సుందర్
హైద్రాబాదు	సికింద్రాబాదు	వరంగల్	ఖమ్మంమెట్టా.

Cima చమ్రియా డిస్ట్రిబ్యూటర్స్

నేటి రాత్రి ప్రఖ్యాతివహించిన 91 వ రోజు నేటి రాత్రి

...సారథి చిత్రం...

రోజులు మారాయి

(తెలుగు)

తారలు - నాగేశ్వర్రావు, సి. యస్. ఆర్, రేలంగి, జానకి, హేమలత, అమ్మాజి

రాజేశ్వర్ సికింద్రాబాద్. రాజరాజేశ్వరి వరంగల్.

Cima ఆల్ ఇండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.